




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి: 04 సంచిక: 217 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 17 మంగళవారం సెప్టెంబరు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-





## రేవంత్ ట్రాప్‌లో బీఆర్ఎస్?

> ఎమ్మెల్యేకే పీఏసీ ఛైర్మన్ పదవి ఇచ్చింది కాంగ్రెస్. అధికారికంగా మాత్రం ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే. అక్కడ నిబంధనల ఉల్లంఘన జరగలేదు. కానీ దీన్ని హ్యాండిల్ చేయడంలో బీఆర్ఎస్ చూపించిన దూకుడుతో రేవంత్ రాజకీయం చేశారు. అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెప్పడంపై కౌశిక్ రెడ్డి ఆవేశంగా స్పందించారు. కౌశిక్ రెడ్డి దూకుడును కాంగ్రెస్ పక్కాగా ఉపయోగించుకుంది. ఆయనను మరింతగా రెచ్చగొట్టింది. ఇలాంటి సమయంలోనూ సంయమనం పాటించాల్సిన బీఆర్ఎస్ నేతలు.. మరింత దూకుడుగా వెళ్లి కాంగ్రెస్ పని సులభం చేశారు.

### కొంపముంచిన పీఏసీ ఛైర్మన్ వివాదం
### డైవర్షన్ పాలిటిక్స్ అంటూ బీఆర్ఎస్ విమర్శలు
### కౌశిక్ రెడ్డిని పక్కాగా ఉపయోగించుకున్న కాంగ్రెస్
### తమను తాము కంట్రోల్ చేసుకోలేకపోతోన్న గులాబీ నేతలు
### ప్రతి సారి బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బలే...

హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రజా సమస్యల నంచి దృష్టి మళ్లించడానికే రేవంత్ రెడ్డి తరచూ ఓ అంశాన్ని హైలెట్ చేస్తున్నారని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. నిజంగా రేవంత్ రెడ్డి అలాంటి ప్లాన్లు చేస్తున్నట్లుగా బీఆర్ఎస్‌కు స్పష్టమైన అవగాహన ఉంటే.. ఏం చేయాలి ?. ఆ ట్రాప్‌లో పడకుండా ప్రజా సమస్యలనే హైలెట్ చేయాలి. కానీ బీఆర్ఎస్ పార్టీ కంట్రోల్ చేసుకోలేకపోతోంది. ఆ ట్రాప్‌లో పడి వెళ్లిపోతోంది. మళ్లీ రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దానికి సాక్ష్యం.. కౌశిక్ రెడ్డి – అరికెపూడి గాంధీ వ్యవహారమే. పబ్లిక్ అకౌంట్స్

మిగతా 2లో

## ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా...

### మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా
### దేశ ఐక్యత కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ
### విగ్రహావిష్కరణలో సీఎం రేవంత్



హైదరాబాద్ సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## 2035 నాటికి 40వేల మెగావాట్ల గ్రీన్‌పవర్

### ఉత్పత్తికి ప్రత్యేక పాలసీ
### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



రాష్ట్రంలో 2035నాటికి 40వేల మెగావాట్ల గ్రీన్‌పవర్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నామని తెలిపారు. సోమవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో నిర్వహించిన నాలుగో ప్రపంచ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడిదారుల సమ్మేళనానికి భట్టి రాష్ట్ర ప్రతినిధిగా హాజరయ్యారు.

2

## హైడ్రానే అజెండా

### 20న సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ బేటీ
### హైడ్రాకు చట్టబద్ధతపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
### వంద పంచాయితీల ఏర్పాటుపై చర్చ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16,** హైదరాబాద్‌లో హైడ్రా దూకుడుతో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని కట్టడాలను హైడ్రా నేలమట్టం చేస్తుంది. ఇప్పటికే 200 ఎకరాలకుపైగా కబ్జా అయిన చెరువులు, కుంటల భూమికి విముక్తి కల్పించింది. బాధితులు కోర్టును ఆశ్రయిస్తున్నా.. కోర్టు తీర్పు వచ్చేలోగా కట్టడాలు నేలమట్టం అవుతున్నాయి. అయితే తాజాగా హైడ్రా చట్టబద్ధతనే ప్రశ్నిస్తూ కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి, హైడ్రాకు నోటీసులు జారీచేసింది. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు కూల్చడాన్నీ కోర్టు తప్పు పట్టింది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా స్పందించారు. హైడ్రాకు త్వరలో చట్ట బద్ధత వస్తుందని తెలిపారు. క్యాబినెట్ ఆమోదిస్తుందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతారని వెల్లడించారు. రంగనాథ్ చెప్పింది నిజం కాబోతోంది.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 20న జరుగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు డాక్టర్ బీఆర్ అబేద్కర్ సచివాలయంలో

## నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు..

### రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు వ్యతిరేకంగా నిరసన



సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది.

2

## జనసేన నేత జానీ పై రేప్ కేసు

### ముంబై హెూటల్‌లో లైంగికదాడి
### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత యువతి.. కేసు నమోదు



2

నార్సింగి పోలీసులు జానీమాస్టర్‌పై 376,506,323 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితురాలిని పోలీసులు ఇంట్లోనే విచారించారు. అనంతరం ఆమె నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని మరిన్ని వివరాలను తెలిపింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా...

హైదరాబాద్ సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశం కోసం తల్లిని కూడా పోగోట్టుకున్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. యువతకు దశా దిశా చూపిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. సీఎం రేవంత్ తన ప్రసంగంలో బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. కంప్యూటర్లు రాకపోతే సిద్ధిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రత్న మనందరి మార్గదర్శి దేశాన్ని 21 వ శతాబ్దంలోకి తీసుకురావడానికి మనం ఉపయోగిస్తున్న సాంకేతిక టెక్నాలజీ విప్లవానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ నాంది పలికారని అన్నారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం చేసారని అన్నారు.

## 2035 నాటికి 40వేల మోగావాట్ల గ్రీన్‌పవర్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 రాష్ట్రంలో 2035నాటికి 40వేల మెగావాట్ల గ్రీన్‌పవర్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రత్యేక పాలసీని రూపొందిస్తున్నామని తెలిపారు. సోమవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో నిర్వహించిన నాలుగో ప్రపంచ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడిదారుల సమ్మేళనానికి భట్టి రాష్ట్ర ప్రతినిధిగా హాజరయ్యారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను సదస్సులో భట్టి వివరించారు. ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక కారిడార్లు, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లుతున్నదని, ఇవి గ్రీన్‌పవర్ ఉత్పత్తికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్రంలో 1500 నుంచి 3వేల మోగావాట్ల హైడ్రోజన్, జియోథర్మల్, 250 మెగావాట్ల మినీ హైడల్ విద్యుదుత్పత్తికి అవకాశముందని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పలు సంస్థల ప్రతినిధులను భట్టి విక్రమార్క కోరారు. సమావేశానికి హాజరైన గిజ్, టాటా పవర్, సెంకార్ప్, వెల్‌స్పన్, రెన్యూపవర్, ఇండియన్ ఆయిల్, ఎన్‌హెచ్‌పీసీ, వోఎన్‌వైఎక్స్, హీరోపవర్, ఊర్జా ఎనర్జీ, కేజీపీఎం సంస్థల ప్రతినిధులతోనూ భట్టి భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం వెంట విద్యుత్తు సంస్థల సీఎండీలు ముషారఫ్ ఫారూఖీ, వరుణ్‌రెడ్డి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు ఉన్నారు.

## జనసేన నేత జానీ పై రేప్ కేసు

బండ్లగూడ, సెప్టెంబర్ 16 : సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం.. 2017లో ఒక టీవీ షోలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్‌తో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్టు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ముంబైలోని ఓ హొటల్‌లో తనపై లైంగికదాడికి పాల్పడినట్టు తెలిపింది. నార్సింగి పోలీసులు జానీమాస్టర్‌పై 376,506,323 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధితురాలిని పోలీసులు ఇంట్లోనే విచారించారు. అనంతరం ఆమె నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని మరిన్ని వివరాలను తెలిపింది. మతం మార్చుకుని వివాహం చేసుకోవాలని వేధిస్తున్నాడని చెప్పింది. ఒప్పుకోకుంటే అవకాశాలు రాకుండా అడ్డుకుంటానని బెదిరించినట్టు తెలిపింది. విచారణ తరువాత చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

## రేవంత్ ట్రాప్‌లో బీఆర్ఎస్ ?

కమిటీ చైర్మన్ గా విపక్ష నేతను నియమించడం సంప్రదాయం. ఆ ప్రకారం బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు కు ఇవ్వాలని దరఖాస్తు వెళ్లింది. అయితే స్పీకర్ మాత్రం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇచ్చారు. ఆయన పార్టీ మారిపోయారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. మారలేదని ఆయన అంటున్నారు. నిజానికి సాంకేతికంగా ఆయన పార్టీ మారకపోయినా బీఆర్ఎస్‌కు దూరమయ్యారు. కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. అనధికారికంగా అయినా తమ పార్టీకి అనుబంధం ఉన్న ఎమ్మెల్యేకే పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చింది కాంగ్రెస్. అధికారికంగా మాత్రం ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే. అక్కడ నిబంధనల ఉల్లంఘన జరగలేదు. కానీ దీన్ని హ్యాండిల్ చేయడంలో బీఆర్ఎస్ చూపించిన దూకుడుతో రేవంత్ రాజకీయం చేశారు. అరికెపూడి గాంధీ తాను బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెప్పడంపై కౌశిక్ రెడ్డి ఆవేశంగా స్పందించారు. దూకుడైన.. వివాదాస్పద రాజకీయాలు చేస్తున్న కౌశిక్ రెడ్డి మాట కంటే ముందు ఇతర నేతల ఇళ్లపైకి వెళ్తానని బయలుదేరుతున్నారు. కౌశిక్ రెడ్డి దూకుడును కాంగ్రెస్ పక్కాగా ఉపయోగించుకుంది. ఆయనను మరితంగా రెచ్చగొట్టింది. ఇలాంటి సమయంలోనూ సంయమనం పాటించాల్సిన బీఆర్ఎస్ నేతలు.. మరింత దూకుడుగా వెళ్లి కాంగ్రెస్ పని సులభం చేశారు. ఈ పరిణామాలతో సెటిలర్లకు బీఆర్ఎస్ వ్యతిరేకం అయినట్లయింది. అలాగే శాంతిభద్రతల సమస్యను తీసుకు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడం ద్వారా రేవంత్ రెడ్డి మరో కోణాన్ని ప్రజల ముందు ఉంచారు. ఇవన్నీ ఆలోచిస్తే.. చాలా డ్యామేజ్ జరుగుతుదని తెలిసి..బీఆర్ఎస్ పూర్తిగా సైలెంట్ అయిపోయింది. గాంధీ కన్నా రేవంత్ నే టార్గెట్ చేస్తూ తర్వాత విమర్శలు చేశారు. కానీ అప్పటికే జరాగల్సిన నష్టం జరిగిపోయిందన్న వాదన ఉంది. రేవంత్ రెడ్డి పాలన చేపట్టిన మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీని ఫిక్స్ చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కావొచ్చు.. హైడ్రా విషయంలో కావొచ్చు.. రుణమాఫీ విషయంలో కావొచ్చు.. బీఆర్ఎస్ ఆవేశపడేలా చేసి.. తన రాజకీయం తాను చేస్తున్నారు. వీటన్నింటిపై బీఆర్ఎస్‌కు అవగాహన ఉంది. రేవంత్ అలా చేస్తున్నారని అంటున్నారు కానీ.. తమను తాము కంట్రోల్ చేసుకోలేక ట్రాప్ లో పడిపోతున్నారు. అందుకే బీఆర్ఎస్ కు ప్రతీ సారి ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. గ్రేటర్ ఎన్నికలు మరో ఏడాదిలో జరగనున్నాయి. ఈ ఘటనలు ఖచ్చితంగా బీఆర్ఎస్ కు మైనస్ అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. రేవంత్ కోరుకున్నది కూడా అదే. బీఆర్ఎస్ చేసింది కూడా అదే.

## హైడ్రానే అజెండా ?

కేబినెట్ భేటీ జరుగుతుంది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగగిన నష్టంపై ప్రధానంగా చర్చిస్తారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన పరిహారంపైనా చర్చించే అవకాశం ఉంది. నిధుల కేటాయింపు.. పరిహారం ఏ జిల్లాకు ఎంత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు. ధరణి స్థానంలో కొత్తగా తెచ్చే భూమాత పోర్టల్‌పై కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. మూసీ ప్రక్షాళనపైనా చర్చిస్తారని సమాచారం. బీసీ కులగణనపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇక కీలకమైన హైడ్రాకు చట్టబద్ధత, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బిల్డింగ్ అనుమతులు, ఎన్‌వోసీ జారీలో హైడ్రాను భాగస్వాములను చేయడం వంటి విషయాలపైనా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. హైడ్రాకు ఇప్పుడు ఉన్న అధికారాలతోపాటు కొత్తగా మరిన్ని అధికారాలు కల్పిస్తారని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా వంద పంచాయతీల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

## నేడు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు..

హైదరాబాద్ : సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. రేపు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

# గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి నరేందర్ రెడ్డి... ?

కరీంనగర్, సెప్టెంబర్ 16, విద్యా కుసుమం రాజకీయాల్లోకి అడుగు పెడుతుందని వావిలాల నరేందర్ రెడ్డి ప్రకటించారు. పుట్టి పెరిగిన జగిత్యాలలో తొలి రాజకీయ ప్రకటన చేశారు. ట్యూటర్‌గా మొదలైన ప్రస్థానం.. 34 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా సాగిందని.. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతగా కొనసాగుతున్నానని చెప్పారు.ఉత్తర తెలంగాణకు గర్వ కారణంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయని నరేందర్ రెడ్డి వివరించారు. కేజీ నుండి పీజీ వరకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని.. విద్యార్థులు వారి పేరెంట్స్, శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. శాసన మండలిలో తన వాయిస్ వినిపిస్తానని, ఏ పార్టీకి సంబంధం లేకుండా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు. 3 తరాల జనరేషన్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నానని, అందరికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ.. రాజకీయ వేత్తగా ఎదగాలని అనుకుంటున్నట్టు వివరించారు. రాజకీయాల్లోకి వచ్చినా.. విద్యా వ్యవస్థను వదిలేది లేదన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగిస్తూ.. రాజకీయంగా రాణిస్తూ రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తానని స్పష్టం చేశారు.2018లో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసిన నరేందర్ రెడ్డి.. గాంధీభవన్ లో చేరిన తర్వాత కరీంనగర్ లోనూ భారీ ప్రదర్శన చేపట్టారు. ఆ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు ఖాయమని హామీ లభించడంతో.. నరేందర్ రెడ్డి అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా పొన్నం ప్రభాకర్ పోటీలో నిలువాల్సి రావడంతో నరేందర్ రెడ్డి తప్పుకున్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. రాజకీయ పార్టీలన్నింటితోనూ నరేందర్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ బరిలో నిలువాలని యోచిస్తున్నారు.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజారెడ్డి కరీంనగర్‌లో పేరొందిన వైద్యురాలు. దీంతో వైద్య వర్గాల నుంచి తమకు సహకారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దశాబ్దాలుగా కరీంనగర్ లో వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ వనజారెడ్డి.. తనకున్న పరిచయాలు, సన్నిహితులు, సిబ్బంది సహకారం కూడా రాబట్టుకోవచ్చుని ఆశిస్తున్నారు.1991 నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాల పాటు లక్షన్నరకు పైగా విద్యార్థులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదువుకున్నారు. వారు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. 90 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉండటం సహజమైనందున పూర్వ విద్యార్థులందరూ కూడా తనకు మద్దతునిస్తారనే విశ్వాసాన్ని నరేందర్ రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్న టీచర్లు, సిబ్బంది అండగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల వారీగా ఉపాధ్యాయులు, తన సన్నిహితులతో సమావేశాలు జరుపుతున్నారు. నరేందర్ రెడ్డి తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలత వ్యక్తమైన తర్వాతనే పోటీకి సిద్ధపడ్డారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం దక్కితే.. ఆ పార్టీ పరంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల సహకారంతో మరింత మద్దతు లభించే అవకాశం ఉంది. కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రెడ్డి సామాజికవర్గానికి మొదటి నుంచి తనవంతుగా సహాయసహకారాలు అందిస్తుండతన పేరిట విఎన్ఆర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి.. పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు నరేందర్ రెడ్డి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తనకు వీలైనంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రానున్న కాలంలో తన ఫౌండేషన్ ద్వారా అత్యధిక ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందించే దిశగా నరేందర్ రెడ్డి కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు.

## ఇద్దరు మృతి

జగిత్యాలజగిత్యాల-ధర్మపురి జాతీయ రహదారి పై జగిత్యాల రూరల్ మండలం పోలస స్టేజి వద్ద వరుసగా రెండు ద్విచక్రవాహనల ను ప్రైవేట్ బస్సు ఢీ కొట్టిందిజ ఘటనలో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. మృతుల్లో ఒకరు వృద్ధుడు, 13 సంవత్సరాల బాలిక వున్నారు. మరొక బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారికి జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై నుండి బస్సు వెళ్ళడం తో మృతదేహాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది

# జగదంబ భవాని మాత నవరాత్రి దీక్ష..

**భక్తులకు సందేశం చెప్తున్నా పౌరదేవి శిష్యులు శేఖర్ మహారాజ్**

అక్షరవిజేత,కంగ్టి:కంగ్టి మండల పరది లోని ముకుంద నాయక్ తండా లో మంగళవారం నాడు ఉదయం నాలుగు గంటల సమయం నుండి భవాని మాత ఆలయం లో పూజలు నిర్వహించి దీక్ష దారు లకు దీక్ష ను స్వీకరిస్తారని, పూజారి గోవింద్ మహారాజ్, తెలిపారు, బంజారా సహోదరులు ప్రతి ఒక్కరు దీక్ష మాల ధరించు వారు ముకుంద నాయక్ తాండకు రావాలని, బంజారా కాశీ పౌరదేవి పూజారులు శ్రీ బాబు షింగ్ మహారాజ్ మరియు శేఖర్ మహారాజ్ లు వచ్చి దీక్ష నిస్తారని వారు తెలిపారు, ఈ దీక్ష రేపటి (మంగళవారం )నాటి నుండి 17-9-2024 నుండి స్వస్తీ శ్రీ చంద్రయన శ్రీ క్రొధి నామ సంవత్సరం పంచమి 7-102024 వరకు, (21) రోజులు ఉంటాయని ఆలయ పూజారి భిక్కు మహారాజ్ తెలిపారు. అలాగే ప్రతి బంజారా జాతీయులు, దీక్ష లు ధరించాలని శేఖర్ మహారాజ్ సోమవారం నాడు శ్రీ కాళికా మాత మందిరం ప్రారంభోత్సవం లో



తెలిపారు, వారు మాట్లాడు తు బంజారా కాశీ ఐనా పౌరదేవి గురువు శ్రీ శ్రీ శ్రీ తపస్వి రామారావ్ మహారాజ్ మన జ్యాతి గురుంచి ఎంతో పోరాటం చేసారని, నిత్యం బంజారాల గురుంచి శ్రమించారాని పిటాది పతి శిస్యులు శేఖర్ మహారాజ్ తెలిపినారు ప్రతి ఒక్క గిరిజన సహోదరు లు దీక్ష ధరించి దైవ మార్గం లో నడవాలని, వ్యాసనాలకు దూరంగా ఉండాలని, దీక్ష వల్ల మీ కోరికలు నేర వేరుస్తాయని తెలిపారు

# కాళికా మాత దేవాలయం ప్రారంభోత్సవం

అక్షరవిజేత,కంగ్టి :కంగ్టి మండలం లోని రాజారామ్ తాండ పరది లోని సాధు తాండ లో శనివారం,నుండి సోమవారంనాటి వరకు పురోహితు ల తో మూడు రోజులుగా విగ్రహా ప్రతిష్టపానకు పూజలు నిర్వహించారు ఈ మందిరాన్ని విజయ్ మహారాజ్ నిర్మించిన శ్రీ మహంకాళి అమ్మవారి గుడిని, ప్రారంభించి సోమవారం నాడు శిఖరము ఎక్కించారు, ఈ ప్రారంభోస్తవమ్ లో బంజారా పిటాది పతి, శీస్సులు శేఖర్ మహారాజ్, ఆల్ ఇండియా సాధు ప్రతినిధి సంగ్రామ్ మహారాజ్, ఝూప మహారాజ్,లు సరిచంద్ మహారాజ్ లు పాల్గొని విగ్రహం, శిఖరము ప్రతిష్టపన చేసారు వారు మాట్లాడు తు ప్రతి ఒక్కరు, దైవ మార్గం లో నడచు కోవాలని, తల్లి దండ్రులను పూజించాలని, అందరు ఐక్య మత్యం తో ఉండాలని, ఒకరికి ఒకరు గౌరవించాలని, సూచించారు, దైవ మార్గం లో నడవడిక వలన అందరు సంతోషంగా ఉంటారని తెలిపారు, ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యా ను నేర్పించాలని, ఉన్నత చదవును చదువుకొవాలని సూచించారు, అలాగే బంజారా కాశీ ఐనా పౌరదేవి కి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఈ నెల 26వ తేదీన నంగరా భవన్ ప్రారంభో త్సవానికి పౌర దేవికి



వస్తున్నారాని, ఇక్కడి బంజారా సహోదరులు రావాలని కోరారు అదేవిదంగా, కొండాపూర్ హనుమాన్ మందిర్ పిటాది పతి సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సనాతన ధర్మమ్ లో నడవాలని మధ్య పానం కు దూరంగా ఉండాలాలి, జీవ హింస చేయకూడదని, ఒక్కరికి ఒక్కరు గౌరవించాలని, దివాను సారం పొందాలని భక్తులకు ఉపదేశన్నిచ్చారు, తదనంతరం అన్నప్రసాదం స్వికరించారు ఆయా గ్రామ ల భక్తులు పాల్గొన్నారు

# మతం కన్నా మానవత్వం గొప్పది.

**రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : మతం కన్నా మానవత్వం గొప్పదని, గత 30 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అంటూనే జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ ఒకటవ వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ శోభా యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. గణేష్ శోభా యాత్రను జిల్లా అంతట సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో పనిచేయాలని, పేదలను ఆదుకోవడమే మనందరి ఆశయం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తున్నామని తెలిపారు. అలాగే నల్లగొండ జిల్లాను రాష్ట్రం లోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని, ముఖ్యంగా 2000 కోట్ల రూపాయలతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో శంకుస్థాపన చేయిస్తామని, 450 కోట్ల రూపాయలతో నల్లగొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల వంటి పనులు జరుగుతున్నాయని, పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10 తాగు నీటి ట్యాంకులు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5 తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని, త్వరలోనే పనులు పూర్తవుతాయని చెప్పారు. 2 సంవత్సరాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో పాటు, సిసి రోడ్లను పూర్తి చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు గాను హౌసింగ్ బోర్డ్ కి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, మరో 25 ఎకరాలలో 80 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలంతా నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా



నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన ఉత్సవ కమిటీలకు అలాగే అధికారులు, యువతకు సూచించారు. షార్ట్ సర్క్యూట్ తో పాటు గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే చోట ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలతో పాటు, డ్రోన్ కెమెరాలు సైతం వినియోగిస్తున్నామని, యువత ఎక్కడ రెచ్చ గొట్టే చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు.

అంతకు ముందు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయకుమార్, వక్త అప్పల ప్రసాద్, చింత సాంబమూర్తి, శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీమ్, ఆఫీస్, గోలి మధుసూదన్ రెడ్డి, సంపత్, నాగం వర్షిత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

జిల్లాలో ప్రత్యేకించి నల్లగొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, డిఎస్పీ, పోలీసు అధికారులు, ఆర్డీఓ, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులను మంత్రి శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, అబ్బగోని రమేష్ గౌడ్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఆర్డిఓ రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాజా వీరభద్రం కి నివాళులర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు!!

అక్షర విజేత నేలకొండపల్లి నేలకొండపల్లి గ్రామానికి చెందిన బాజా వీరభద్రం పెద్ద కర్మ వారి స్వగ్రుహం



నేలకొండపల్లి లో జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొని బాజా వీరభద్రం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు. ఇంకా ఈకార్యక్రమంలో నేలకొండపల్లి కాపు సంఘం నాయకులు కందికొండ సత్యనారాయణ,బాజా నాగేశ్వరరావు, మొరిశెట్టి రామచంద్రరావు, గడ్డే రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా టీపీసీసీ సభ్యులు రామానంద్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత నర్సంపేటమన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నిధి జననేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రధాన అనుచరుడు యంగ్ డైనమిక్ లీడర్ యూత్ ఐకాన్ రోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ జన్మదిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, అనుబంధం సంఘాల నాయకులుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు,

## పాములపర్తి రామాలయం మట్టి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు

**- తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,జడ్పిటిసి మంగమ్మ, రామచంద్రం**

అక్షర విజేత గజ్వేల్ సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజు రామాలయం మట్టి వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ నాచారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ హరి పంతులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ,ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, అశోక్,లక్ష్మణ్,కిష్టారెడ్డి, వెంకట్ రెడ్డి,రమేష్ ,ఆంజనేయులు ,వెంకటేష్ ,నర్సింగరావు, ప్రభాకర్,నరేష్, మల్లారెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.



అక్షర విజేత

# దిండి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణఖేడ్ మండలం సంజీవు రావ్ పేట్ గ్రామంలో గ్రామ ప్రజలు అందరూ కలిసి నిర్వహించిన పాండురంగ విఠలేశ్వరుని దిండి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి వారితో కలిసి దిండిలో నడుస్తూ భజన చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్, నాయకులు సాత్విక్, శంకర్ రావు, అంజయ్య, సత్యం, తదితరులు ఉన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**అక్షర విజేత ఖమ్మం :-** నగరంలోని వెంకటగిరి బ్రిడ్జి కింద రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయింది. శరీర భాగాలు విడిపోయి ఉన్న మృత దేహం కనిపించగా రైల్వే పోలీసులు వర్తించి అరుణ సేవా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావుకి సమాచారం అందించారు. ఈ క్రమంలో తన సిబ్బందితో అక్కడ చేరుకొని మృతదేహాన్ని పోలీసుల సహకారంతో ఖమ్మం ప్రభుత్వ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు మృతిపై దర్యాప్తు చేపట్టారు.

# కుంగ్ ఫు విద్యార్థులను అభినందించిన గాగిలాపూర్ 27వ కౌన్సిలర్ శంకర్ నాయక్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** గత నెల యాదాద్రి భువనగిరి లో జరిగిన ఆగస్టు నాలుగోవ నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంగ్ ఫు టైక్వాండో ఛాంపియన్షిప్ గాగిలాపూర్ కుంగ్ ఫు కరాటే మాస్టర్ నరేష్ మాస్టర్ ఆధ్వర్యంలో నేషనల్ లెవెల్ లో గాగిలాపూర్ మరియు గండిమైసమ్మ విద్యార్థులు పాటిస్పేట్ మన గాగ్గిలపూర్ 8 మెంబర్స్ పార్టిసిపెంట్ చేశారు. అక్షయ,స్ఫూర్తి, నాని, రోహి , ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రేమ్ కుమార్, జై సింగ్, సాన్విక, వైశాలి, ధనుష్ సెకండ్ ప్లేస్ సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు, గ్రాండ్ ఛాంపియన్షిప్ గాగిలాపూర్ విద్యార్థులు సాధించారు. విషయం తెలుసుకున్న 27వ కౌన్సిలర్ శంకర్ నాయక్ గగ్గిలాపూర్ విద్యార్థులను శు భాకాంక్షలు తెలిపి అభినందించరు. ఇలాంటి ఛాంపియన్షిప్ మరెన్నో గెలుపొందాలని తెలిపారు నా సహాయ సహకారలు ఎల్లప్పుడూ ఉంటుందని కోరారు

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు

# నరేందర్ కి రాష్ట్ర స్థాయి అవార్డ్..

అక్షర విజేత గజ్వేల్ :జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కాచం ఫౌండేషన్ వారి అధ్వర్యంలో జరిగిన సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురువులను ఘనంగా సన్మానించారు.సిద్దిపేట జిల్లా నుండి దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న టి జి టి తెలుగు ఉపాధ్యాయులు వి.నరేందర్ ని ఎంపిక చేసి తెలంగాణా ఉద్యమ నేత వీరమళ్ళ ప్రకాష్, కాచం సత్యనారాయణ గుప్త ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణా ఉద్యమ నేత వీరమళ్ళ ప్రకాష్, కాచం ఫౌండేషన్ ఛైర్మెన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానం గురువులదే అనీ, నవసమాజ నిర్మాతలు గురువులే అనీ అన్నారు. నరేందర్ కరోనా సమయంలో తమ పూర్వపు జగదేవ్ పూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ఆన్లైన్ చదువుల కోసం ప్రత్యేకమైన కృషి చేశారని, యూట్యూబ్ ఛానల్ ద్వారా కొన్ని పాఠాలను వీడియోల రూపంలో అందించారని, సెల్ ఫోన్స్ లేని పేద పిల్లలకు స్వహస్తాలతో రాసిన వర్క్ షీట్ లను విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ఇచ్చారని ఎంతో కొనియాడారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు సాయం కూడా చేస్తున్నారని, ఇటీవల



తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల యొక్క భాషా నైపుణ్యాలను, ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి. పద్య పఠనం, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి, తమ సొంత ఖర్చులతో మేమొంటోలు, షీల్డ్ లు, మరియు కన్సొలేషన్ బహుమతులను, ఇంకా సుమారు 150 విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఇలాంటి ఉపాధ్యాయులను గౌరవించడం మాకెంతో సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వంభర పత్రిక ఎడిటర్ రావికంటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రెటరీ కోదుమూరి దయాకర్ రావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణం విద్యతోనే సాధ్యం

**ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి కెఎల్ఆర్**

**అక్షర విజేత మహేశ్వరం**నాణ్యమైన విద్య అందిస్తామని తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో టీచర్ల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల నేతలు కేఎల్ఆర్ ను కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుల్లో మౌలిక వసతులకు, స్కావెంజర్స్ నియామకానికి అనుమతులు వెంటనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఫౌష్టికాహారం అందిస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. పదోతరగతి లపు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే విజ్ఞానంతోపాటు సంస్కారం వస్తుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు తొలిగి... పేదరికం



పోవాలన్నా... ఉన్నతమైన విలువలతో కూడిన జీవితం గడపాలన్నా... ఒక్క విద్యతోనే సాధ్యమన్నారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సహా ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు డి.కె. అరుణ, అందెల శ్రీరాములు యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ మహా గణనాథుడిని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు, జెపిసి కమిటీ మెంబర్ డి కె అరుణ,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణమ్మ, మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న మహాగణాధుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, అరుణమ్మ,కి ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి , బడంగ్ పేట్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం సంపత్ రెడ్డి, సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, జోరాల ప్రభాకర్, గుండె నాగార్జున, రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం, రేసు నర్సింహారెడ్డి, గుండె గణేష్ బాబు, గడ్డం మధు, తదితరులు పాల్గొన్నారు.



# గణేశ్ నిమజ్జనానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. సోమవారం అయన నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా 14వ మైలురాయి వద్ద ఆయన జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే చోట నీటిలో ప్రమాదం జరగకుండా విగ్రహాలు తీసుకొచ్చిన వారితో నిమజ్జనం చేయించకుండా, జిల్లా యంత్రాంగం ద్వారా ఏర్పాటు చేసిన వారి ద్వారానే నిమజ్జనం చేయించాలని ప్రజలకు సూచించారు.



నిమజ్జనం నిర్వహించే చోట గజ ఈత గాళ్లతోపాటు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది, రెవెన్యూ, పోలీస్,అలాగే విధులకు నియమించబడిన అన్ని శాఖల ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రథమ చికిత్స కిట్లతో పాటు ఓ ఆర్ ఎస్ ద్రావణం ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వారి వెంట తహసీల్దార్, ఎంపీడీఓ,ఇతర అధికారులు ఉన్నారు.

అక్షర విజేత

# ఈ నగరానికి ఏమైంది?

**సుందరాతి సుందరంగా కనిపించే ఈ ఖమ్మంని అంద విహీనం చేసింది ఎవరు?.**

**మురళీధర్ రెడ్డి" మనం ".**

**అక్షర విజేత ఖమ్మం:-**ఒకప్పుడు దేశమంతా కొట్టుకు పోయినా ఖమ్మానికి ఏమీ కాదనే ధీమా జనాల్లో బాగా ఉండేది. అవును ఒకప్పుడు అలానే ఉండేది. గోదావరి జిల్లాలు ముంపుకు గురైనప్పుడు అయ్యో పాపం, అలా ఎందుకు మునుగుతాయి, వరదలు రాకుండా దూరంగా ఇండ్ల నిర్మాణం చేసుకో వచ్చు కదా అని మాట్లాడుకోవడం జరిగేది. ఖమ్మం జిల్లా తన వంతుగా దుస్తులు, ఆహార ధాన్యాలు, డబ్బులు పోగేసి బాధితులకు అందజేసి తన దాతృత్వాన్ని ఘనంగా చాటుకునేది.ఇదంతా గతం...!నేడు ఖమ్మం చినుకు పడగానే చిగురు టాకులా వణికి పోతుంది. మబ్బులు చూడగానే మనసుకు చలి జ్వరం మొదలవుతుంది.

ఖమ్మం నడిబొడ్డున రాజ ఠీవిగా కనిపించే

ఖిల్లా ఒక పక్కన, స్థల పురాణం ఆధారంగా భక్తుల నీరాజనాలు నిత్యం అందుకునే నరసింహ స్వామి గుట్ట మరో ప్రక్కన, ఖమ్మం ప్రజలను పలుకరిస్తూ తీర్థం తీసుకొని వస్తున్నట్లుగా తీర్థాల మీదుగా ప్రవహిస్తూ వచ్చే మున్నేరు నది ఇంకో దిక్కుగా ఖమ్మం మెట్టుగా పేరుగాంచిన మన ఖమ్మం ఒకప్పుడు ఎంతో శోభాయమానంగా వెలిగిపోయేది.

ఆంధ్ర, తెలంగాణ సంస్కృతులకు సంగమ స్థానం గా అలరారుతుండేది.

అలాంటి ఈ ఖమ్మానికి నేడు ఏమైంది...?

ఎందుకిలా జరుగుతోంది...? ఎందరెందరికో రెండు చేతులా దాన ధర్మాలు చేసిన దాతలు నేడు సర్వం కోల్పోయి కట్టు బట్టల పైన వీధుల్లో నిలబడి, ఆహారం కోసం ఎదురు చూడటం, చేతులు చాచడం....?

నిజంగా నాకైతే కన్నీరు తెప్పిస్తుంది.

రాత్రికి రాత్రే జీవితాలు తారుమారైనాయి.

ఇండ్లలో ఒండ్రు మట్టి మేట పెట్టి, వస్తువులన్నీ ఆ ఒండ్రులో కూరుకు పోయాయి. ఇంటిని, వస్తువులను బాగు చేసుకోవడానికి కొన్ని నెలలే పడుతుంది. జీరో కు చేరిన వారి జీవితాలు మళ్ళీ కోలుకొని నిలదొక్కు కోవాలంటే ఎన్ని సంవత్సరాలు పట్టాలి.....?

ఎంతటి ధారుణమైన పరిస్థితితులు...?

వీటికి కారణం అక్రమ కట్టడాలే...!

గత కొన్నేళ్ళు నుండీ తమ తమ రాజకీయ పలుకుబడితో భూమిని కబ్జాలు చేసి ఇష్టారాజ్యంగా వెంచర్లు వేసి

భవన నిర్మాణాలు జరుపుతున్నారు. వర్షానికి వచ్చే వరద కూడా



బయటకు పోలేని పరిస్థితిని తీసుకు వచ్చారు. ఇది మున్నేరు సమీపంలో కాదు. ఖమ్మం నడిబొడ్డున పరిస్థితి.

ఐ.టి హబ్ ఎదురుగా ఉన్న కవిరాజ్ నగర్ మునిగి పోవడమేమిటి...?

కోర్టు సమీపంలో ఉన్న ట్రెండ్స్ దగ్గరలో వైరా రోడ్డు చెరువు కావడమేమిటి...? అక్కడ రెండు చోట్ల డివైడర్ ను పగులగొట్టి నీటిని నాగార్జున ఫంక్షన్ హాల్ వైపుకు పంపడమేమిటి?

ఖమ్మానికి పట్టిన ఈ దరిద్రమేమిటి...?

నగరం సుందరీకరించాలని ఎక్కడ పడితే అక్కడ కట్టడాలు కట్టి నీరు పోయే పరిస్థితితులు లేకుండా చేసారు. అలాగేతమ స్వార్ధంతో పలుకుబడి ఉపయోగించి అపార్ట్మెంట్ లు, కాలేజీలు, స్కూల్స్ కట్టి తమ ప్రాంతాన్ని చాలా కాస్ట్లీగా చేసుకొని ఆనందిస్తున్నారు ఒక వర్గం వారు.

వారికి ఎవడెక్కడిపోతేం...

ఎవడు ఆగమైపోతేం....? అవసరం లేదు.

వరద బాధితులకు మహా గొప్ప దాతలుగా భోజనాలు పెడతారు, దస్తులు పంచుతారు, చక్కగా ఫొటోలు దిగి, తమతమ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసుకొని ఫోజులు కొడుతుంటారు. కాని తాము చేసింది తప్పని భావించరు.

ఈరోజు ఖమ్మంలోకి వరదను తెచ్చింది వీరే....

ఈరోజు ఖమ్మం ఈ దుస్థితికి రావడానికి కారణం వీరే....

ఈ రోజు వరదల కారణంగా సర్వం కోల్పోయి భార్యాబిడ్డలతో కట్టుబట్టలతో గుండెలు బాదుకుంటూ కన్నీరు కార్చే నాసోదరుల హీన స్థితికి కారణం వీరే....

సుందరాతిసుందరంగా అగుపించే ఈ ఖమ్మాన్ని అందవిహీనం చేసింది వీరే.....

వీరు అభివృద్ధి నిరోధకులు

అక్రమ సంపాదకులు

తోటివారు బాధపడుతుంటే చూస్తూ ఊరుకునే స్వార్ధ చింతనులు.

ఒక్క మాటలో చెప్పాలంటే

సమాజ విరోధకులు....!! మొసలి కన్నీరు కారుస్తున్నారు.

## తెలంగాణ విమోచనదినోత్సవాన్ని

# అధికారికంగా నిర్వహించాలి

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. భారతదేశనికి 1947 ఆగస్టు 15న స్వతంత్రం సిద్ధిస్తే, తెలంగాణ మాత్రం హైదరాబాద్ సంస్థానంగా నిజాం నిరంకుశ నిర్భంధంలో ఉందని, ఆనాడు రజాకార్ల రాక్షస పాలనకు చరమగీతం పలికెందుకు బాంచన్ దొర అన్న చేతులు బంధుకులు పట్టి నిజాంకు ఎదురు తిరిగిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బంధాగి లాంటి మహావీరులు, వీరవనితల పోరాటాస్ఫూర్తితో భైరన్ పల్లి, కడవేండి, పరకాల పల్లెలు నిజాం రజాకార్ల ముకలను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ గడ్డది అని అన్నారు. స్వతంత్రం అనంతరం నిజాం తెలంగాణను భారతదేశంలో కలపను అవసరమైతే పాకిస్థాన్ లో కలుస్తాం అంటే ఆనాటి కేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, తెలంగాణ భారతదేశంలో ఒక భాగమే అని ఆపరేషన్ పోలో నిర్వహించి పోలీస్ చర్య ద్వారా నిజాం మెడలు వంచి, నిజాం బానిస సంకెళ్లు తెంచి తెలంగాణకు స్వేచ్ఛ వాయువును అందించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని మాజీ



సీఎం కేసిఆర్ డిమాండ్ చేసి ప్రతేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, బ్రహ్మాండంగా అధికారికంగా నిర్వహిస్తామని గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసి, తెలంగాణ అమరవీరుల ఆత్మలు గోషించే విందంగా ప్రవర్తించిన కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రజాకార్ల వారసులైన ఎంఐఎం పార్టీ నాయకులకు భయపడి తెలంగాణ విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకూడా తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఓ వర్గం దగ్గర తాకట్టు పెట్టాలని చుస్తే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అంటు తెలంగాణ అమరుల ఆత్మలు గోషించేలాగా కాకుంగా తెలంగాణ అమరుల ఆత్మలు శాంతించేల సెప్టెంబర్ 17ను విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వన్ని కోరారు.

## శాంతియుతంగా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో మండపాలలో నిర్వహించిన వినాయక ప్రతిష్టాపన మండపాల నిర్వాహకులతో బాల్కొండ ఎస్సై బి.నరేష్ నిర్వాహకులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం గణేష్ నిమజ్జనం శాంతియుతంగా



జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసులకు సహకరించాలని ఎస్సై నిర్వాహకులకు కోరారు. డిజేల నిర్వాహకులతో ఎస్సై సమావేశం నిర్వహించి వారికి పలు సలహాలు, సూచనలు చేసారు. భక్తి పాటలతో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు.

## మట్టి గణపతిని నిమజ్జనానికి తరలిస్తుండగా అపశృతి

**అక్షర విజేత ఖమ్మం :-** నగరంలోని గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. బ్రాహ్మణ బజార్ శివాలయం



రోడ్ లో ఏర్పాటుచేసిన 32 అడుగుల మట్టి గణపతి నేలమట్టం అయ్యాడు. నిమజ్జనానికి క్రేన్ సహాయంతో వాహనం పైకి తరలిస్తుండగా ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. ఇది ఖమ్మంలోనే అతి పెద్ద మట్టి గణపతిగా విగ్రహానికి పేరు ఉంది. ఈ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలైనాయి.

## బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**సామూహిక కుంకుమ పూజ**

**పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు**

**విఘ్నేశ్వర కమిటీ చైర్మన్ పస్తాం మంజునాథ్.**

**అక్షర విజేత ఖమ్మం :-** నగరంలోని పాకబండ బజార్ బేడ



బుడగ జంగాల ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగాయి 21వ డివిజన్ 22వ డివిజన్ 24వ డివిజన్ మొత్తం కలిపి సామూహిక కుంకుమ పూజలో పాల్గొనడం జరిగింది. శనివారం అన్నదాన కార్యక్రమం దాదాపుగా 2000 నుంచి 3000 మందికి ఏర్పాటు చేయడం జరిగింది 14వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నామని, బేడ బుడగ జంగాల కమిటీ చైర్మన్ పస్తం మంజునాథ్ పేర్కొన్నారు.

## 14వ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నదానం

**బేడ బుడగ జంగాల కమిటీ చైర్మన్ పస్తం మంజునాథ్ ఆధ్వర్యంలో**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్.**

**అక్షర విజేత ఖమ్మం:-**నగరంలోని పాకబండ బజార్లో బేడ బుడగ జంగాల విగ్నేశ్వర మండపం దగ్గర జరుగుతున్న ప్రత్యేక పూజలు సామూహిక కుంకుమ పూజ మహా అన్నదాన కార్యక్రమము జరిగినది.ఈ మహ అన్నదాన కార్యక్రమమునకు సుమారు2000 మంది భక్తులు హాజరయ్యారు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడఅల్లం దుర్గారావు పాల్గొన్నారు.మహా అన్నదాన కార్యక్రమము 21వ డివిజన్ 22వ డివిజన్ 24వ డివిజన్ మొత్తం కలిపి సామూహిక కుంకుమ పూజలో,అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.14వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆశీస్సులు అందరికీ ఉండాలని కమిటీ చైర్మ న్ ప స్తాం మంజునాథ్ కోరుకుంటున్నామన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ సహకారంతో ఖమ్మంలో వరద బాధిత విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

బాధితులను ఆదుకోండి ఉదారవాదాన్ని చాటండి

ప్రముఖ వ్యాపారవేత్త ఈశ్వర ప్రగడ హరి బాబు.

అక్షర విజేత ఖమ్మం :-మున్నేరు వరద ముంపు,ఖమ్మం ప్రజలను అతలాకుతలం చేసిందని, ఈ వరద ముంపులో అనేకమంది ప్రజలు సర్వం పోగొట్టుకొని కట్టు బట్టలతో నిలిచారని అలాంటి వారిని ఆదుకోవడానికి పెద్ద మనసుతో దాతలు మరింత ముందుకు రావాలని ప్రముఖ వ్యాపారవేత్త హీరో హోండా షోరూం అధినేత ఈశ్వర ప్రగడ హరిబాబు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ బెంగళూర్ అధ్యక్షులు పవిత్రన్ అందించిన ఆర్థిక సహకారంతో ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు అచ్యుత రామారావు సేవాభావంతో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడిలో బొక్కల గడ్డ తదితర ప్రాంత నివాసంలోని 104 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద పంపు నుండి ఇప్పుడిప్పుడే ప్రజలు కోలుకొని సాధారణ జీవన విధానంలోకి వస్తున్నారన్నారు. మానవత దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్



ఆఫ్ బెంగళూరు అధ్యక్షులు పవిత్రన్, ఆదిత్య ఫౌండేషన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బరాజు అచ్యుత రామారావు వైద్యశాఖ రిటైర్డ్ ఉన్నతాధికారి డాక్టర్ సోమరాజు, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, నగర అధ్యక్షులు నూకల మోహన్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి, భువనవిజయం జిల్లా అధ్యక్షులు వేంకట రాణా ప్రతాప్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీరప్ప దేవాలయం కమిటీ చైర్మన్ దేవర వెంకన్న, రేగు లింగస్వామి, జెట్టి కృష్ణయ్య, నాలం సతీష్ ఆళ్ళ సాయికిరణ్, మారాటి ఆదయ్య, మోటే కుమార్, సైదులు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన పై నెలకొన్న వివాదం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డ్ ప్రాంతంలో శివాజీ వద్ద ఏర్పాటు చేయనున్న పనులకై గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థలాన్ని పరిశీలించారు. మార్కెట్ యార్డులో గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శివాజీ విగ్ర ఏర్పాటుకు పనులు సైతం గత నాలుగోల క్రితం ప్రారంభించేందుకు సన్నాలు చేశారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఒక వర్గం వారు శివాజీ విగ్రహం మార్కెట్ యార్డు తలం వద్ద ఏర్పాటుపై అభ్యంతరం తెలిపారు. దీంతో కొద్దిసేపు గ్రామంలో ఒక వర్గానికి, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఒక వర్గంగామారి కచ్చితంగా శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాల్సిందనని, అడ్డు ఎవరు చెప్పినా విగ్రహ స్థాపన ఆగదని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తేల్చి చెప్పారు. దీంతో గ్రామంలో రెండు వర్గాలుగా ఏర్పడి ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఒకానొక సందర్భంలో విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకించిన వర్గం వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఒక వర్గం వారి వ్యాపారాలు చేస్తున్న వారి నుండి కొనుగోలు చేయవద్దని తీర్మానం చేసే వరకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. ఉద్రిక్తత పరిస్థితులు ముదరక ముందే ఆర్మూర్ ఎసిపి బస్వా రెడ్డి, సీఐ శ్రీధర్ రెడ్డి, స్థానిక తాసిల్దార్ శ్రీకాంత్, స్థానిక ఎస్సై, పలువురు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని



ఆదివారం రోజున ఇరు వర్గాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించి శాంతింప చేశారు. ఈ సమావేశానికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు, శివాజీ యూత్ సభ్యులు, మహిళ సంఘాల మహిళా మణులు, యువజన సంఘాల సభ్యులు, అధిక సంఖ్యలో విచ్చేశారు. ఏది ఏమైనా అధికారులు సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించడం వల్ల, పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయకముందే చొరవతీసుకోవడం పట్ల ఇరు వర్గాల మధ్య విభేదాలు తలెత్తకుండా సమస్య పరిష్కరించడం పట్ల అధికారుల తీరుపట్ల అభినందనీయులని పలువురు పేర్కొంటున్నారు.

# 2,22000వేల కు లడ్డుని సొంతం చేసుకున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం నరసింహ ముదిరాజ్

ప్రజలందరికీ అంతా మంచి జరగాలి

రికార్డు స్థాయిలో లడ్డూ వేలం సర్దార్ పటేల్ వినాయకుడు

అక్షర విజేత మహేశ్వరం ప్రజలందరికీ అంతా మంచి జరగాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం నరసింహ ముదిరాజ్ విఘ్నేశ్వరుని కోరారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో విఘ్నేశ్వర ఉత్సవాల భాగంగా రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ యువజన సంఘం ఆదివారం వేలంపాట నిర్వహించారు. సర్దార్ పటేల్ లడ్డు వేలం పాటలో పోటాపోటీగా పాట పాడి రికార్డు స్థాయిలో మొదటిసారిగా 2,22,000 పాట పాడి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం నరసింహ ముదిరాజ్ లడ్డు నీ కైవసం చేసుకున్నారు. లింగం నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ అంత మంచి జరగాలని విఘ్నేశ్వరుడు ప్రజలు కోరుకున్న కోరికలు నెరవేర్చి



మంచి జరగాలని నరసింహ వినాయకుడిని ప్రార్థించారు. సర్దార్ పటేల్ వద్ద వేయించిన వేలంపాటలో లడ్డు దక్కడం నాకు చాలా సంతోషంగా ఉందని లింగం నరసింహ ముదిరాజ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సభ్యులు కాలినవాసులు భక్తులు పాల్గొన్నారు.

# హిందీ బోధించే ఉపాధ్యాయురాలికి సన్మానం

అక్షర విజేత, మోర్తాడ్ : జాతీయ భాషా హిందీ దివాస్ ను పురస్కరించుకొని పాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించే ఉపాధ్యాయురాలు జయశ్రీని ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్ రావు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీ, హిందీలో కవితలు, డ్రామా వివిధ కార్యక్రమాలు, పాఠశాలలో ఘనంగా నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్, చంద్రశేఖర్, నరసింహస్వామి, జైశ్రీ, త్రివేణి, రాజేశ్వరి, పిఈటి లచ్చన్న, నరసింహస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న దేవాలయంలో గణపతి నిమజ్జనం



అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లాలోని పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం రోజున పురవీధుల్లో ఊరేగింపు అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం లోని ధర్మగుండం (కోనేరు)లో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు స్థానాచార్యులు అర్చకులు పర్యవేక్షకులు సురేందర్, ఆలయ సిబ్బంది వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం

విగ్రహ దాత- డాక్టర్ కాముని నవీన్' దంపతులు

అన్నదానం దాత: పాలకుర్తి నాగేశ్వరరావు దంపతులు

అక్షర విజేత ఖమ్మం :-శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ 1వ వార్షికోత్సవం 2024.21 వ డివిజన్,పార్శి బంధం లో జరిగే అన్నదానం కార్యక్రమం కు ముఖ్య అతిధులు



మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలెపువెంకట్ రమణ , కార్పొరేటర్ ఆళ్ల నీరీషా , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వర్ దంపతులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు :వడెం కిరణ్ కుమార్ శీలం నాగరాజుకాముని నవీన్ ఈశ్వర్ కుమార్పెద్దప్రోలు కృష్ణ సాయిబందు చోడే నరేష్ పెద్దప్రోలు సుబ్బారావు శీలం వెంకటేశ్వర్లుచెరుకుపల్లి సందీప్ నక్కావిద్యా సాగర్ఉదారపు భద్రం ఉదారపు ఉపేందర్ ఉదారపు బాల వెంకట్తాటి మనీష్ సంభోజు రాముబొల్లోజు సాయి కిరణ్ ఎమ్మడి పాపారావుతధితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఉచిత ఫ్యాన్, గ్యాస్ రిపేర్ కార్యక్రమం

అక్షర విజేత ఖమ్మం :-జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఇస్లాంపేట ఆఫీసు నందు ఉచిత ఫ్యాన్ రిపేర్ కార్యక్రమాన్ని జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ప్రారంబిచారు. వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చి ఫ్యాన్ సర్వం పాడైపోయిన వారి కోసం ఉచిత ఫ్యాన్ రిపేర్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. వరద బాధితులు ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. గత వారం రోజులుగా ఉచిత గ్యాస్ స్టవ్ రిపేర్ కార్యక్రమము నిర్వహించి ఉచితంగా 600 గ్యాస్ రిపేరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఇంద్రనగర్ అధ్యక్షులు అబ్రార్ అలీ, ఇస్లాంపేట అధ్యక్షులు షేక్ రఫీ సభ్యులు అబ్దుస్ సుబూర్, మహమ్మద్ గౌస్, అబ్దుల్ హదీ, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఖమ్మం లో ఘనంగా ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-

## కార్మికవర్గ ఐక్యతే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయం.

## ఐక్య కార్మికోద్యమమే సమస్యల పరిష్కారానికి శరణ్యం.

**అక్షర విజేత ఖమ్మం:**-ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య కార్మికోద్యమాలే శరణ్యమని, ఆర్టీసీ కార్మికులు సంఘాల ఐక్యతే స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధ్యేయమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సంఘా లలో అనైక్యత లోపించిన నేపథ్యంలో అన్ని సంఘాలను ఐక్యం చేయడమే ధ్యేయంగా "ఐక్యత పోరాటం" నినాదంతో 1979 సెప్టెంబర్ 16 న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందని అన్నారు.అనేక ఐక్య పోరాటాలలో అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి పోరాడితేనే కార్మికుల సమస్యలు సాధించుకోవచ్చని,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆవిర్భావం,లక్ష్యాలు సాధించిన విజయాలను తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని కనీసం కార్మికుల కష్టాలను తెలుపుకోవడానికి,వారి పక్షాన పని చేసే కార్మిక సంఘాలను లేకుండా చేశారని అందుకనే జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ



విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది అని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల గురించి చెప్పిన వెల్ఫేర్ బోర్డుల రద్దు,యూనియన్ల పునరుద్ధరణ,మరీ ముఖ్యంగా ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం తదితర అంశాలలో ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించకపోగా మరలా యాజమాన్యానికి అనుకూలంగా ఉండే వెల్ఫేర్ బోర్డు లను బలోపేతం చేయడం వల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం తెలియజేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలకు పరిష్కారాలు సాధించాలంటే రాబోయే రోజుల్లో అన్ని సంఘాలు ఐక్యంగా మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు మాట్లాడుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అనేక ఉద్యమాల్లో కార్మిక ఐక్యత కు కారణమైందని మున్ముందు కూడా అందరం కలిసి మన హక్కులను సాధించుకోవడానికి ఐక్య పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, ఎస్.రాము,బుడిగం శ్రీను,బి. నాగిరెడ్డి,సీనియర్ నాయకులు ఆకుతోట శ్రీనివాసరావు, రంగా రామారావు,జే.వెంకటేశ్వర్లు, జి.ప్రభాకర్,వి.రామయ్య, బి.శంకర్,వాసు, ఎం.వెంకటేశ్వర్లు, డీ.కే.మూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు అందరూ కలిసి జరుపుకోవాలి

## ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన

## మత సామరస్యం ప్రతీ ఒక్కరూ పాటించాలి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి( కె.ఎల్.ఆర్ )

**అక్షర విజేత మహేశ్వరం** ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబి శు భాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకోవటం విశేషమన్నారు. వారం రోజుల పాటు పలు సేవ కార్యక్రమాలు, పేదలకు పండ్లు, ఆహార పదార్థాలు పంచి ముస్లిం సోదరులు మానవత్వాన్ని చాటుకుంటున్నారని,కేఎల్ఆర్,అన్నారు. వినాయక నిమజ్జనాలను సంతోషంగా జరుపుకోవాలని కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఆకాంక్షించారు. రూపాలు వేరైనా దేవుడు అందరికీ ఒక్కడే అన్నారు. కాబట్టి కలిసి అందరూ అన్ని పండుగలను



జరుపుకోవాలని ప్రజలకు కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, సహా మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ ఛైర్మన్ షేక్ యుసూఫ్ ఖాద్రీ, సహా పలువురు ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండలం లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

## బి.ఆర్.యస్ నేతల డిమాండ్

**అక్షర విజేత నెక్కొండ** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం లో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు, కావున ఇప్పుడున్న నాయకత్వం ఇప్పుడున్న ప్రభుత్వం నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,పొడిశెట్టి సత్యం,తోట సాంబయ్య,బక్కి కుమారస్వామి, బాధవత్ వేణు,ఈదునూరి వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,శ్రీనాథ్,శ్రీనివాస్, రమేష్,తదితరులు పాల్గొన్నారు

# నేటి ధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేందర్ సన్మానం

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** నేటిధాత్రి తెలుగు వార్తాపత్రిక 20వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన వరంగల్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కి ఆహ్వానిచాడం తో హనుమకొండలోని "నేటిధాత్రి" కార్యాలయంలో వెళ్లి"నేటిధాత్రి" తెలుగు వార్త దినపత్రిక ఎడిటర్ "కట్టా రాఘవేందర్ రావు" గంగరాజుకి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల సంఘం కలిసి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు




మహమ్మద్ సాజిద్ పాషా, కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీం పాషా, వరంగల్ ఉర్దూ జర్నలిస్టుల కమిటీ ఉపా ఉపాధ్యక్షులు మహమ్మద్ అక్రం, ఉప కార్యదర్శి రియాజుద్దీన్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బషీర్ తదితరులు ఉన్నారు

# ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ గ్రామానికి చెందిన జంగడి దీక్షిత (5) సంవత్సరాలు అనే చిన్నారికి గుండెలో చిన్న రంధ్రం ఏర్పడి ఆస్పత్రిలో చిన్నారి తల్లిదండ్రులు చేర్పించి చికిత్సలు చేయిస్తున్నారు. ఈ విషయం బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి సమాచారం అందజేశారు. ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాత్కాలికంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఐదువేల ఆర్థిక సహాయాన్ని బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ద్వారా అందజేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బౌరంపేట్ హెచ్పి పెట్రోల్ వద్ద రోడ్డు ప్రమాదం బైక్ ను ఢీ కొట్టిన రెడిమిక్స్ లారీ.వ్యక్తి అక్కడి అక్కడే మృతి. భార్యకు తీవ్ర గాయాలు ప్రాథమిక దర్యాప్తు లో మృతుడు బీహార్ కు చెందిన రాకేష్ తండ్రి పేరు, రామేశ్వర్, వయసు 32, వృతి వాచ్మేన్ గా గుర్తింపు. రెడీమిక్స్ లారీ డ్రైవర్ పరార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# ఘనంగా ప్రారంభమైన గణేష్ నిమజ్జనం శోభాయాత్ర



**అక్షర విజేత ఖమ్మం:**-ఈరోజు గాంధీ చౌక్ లో జరిగినటువంటి గణేష్ నిమజ్జనం శోభాయాత్ర లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు , ఖమ్మం నగర మేయర్ పునకోల్లు నీరజ,సాదు రమేష్ రెడ్డి , తుపాకుల ఎలగొండ స్వామి , రావూరి సైదుబాబు , కమర్తపు మురళి , పాలపు వెంకటరమణ, బాలగంగాధర్ తిలక్ , తల్లాడ రమేష్ , జిల్లా కలెక్టర్ ముజ్మయిల్ ఖాన్,సిపి సునీల్ దత్తు , మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మీలాద్-ఉన్-నభి శుభాకాంక్షలు

అక్షర విజేత, మోర్తాడ్ : మమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి అనుసరనియమంగా ఆచరిస్తూ ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో మీలాద్-ఉన్-నబి ఉత్సాహ వేడుకలను నిర్వహించుకుంటారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఎదుటివారి పట్ల ప్రేమ, కరుణ భావంకలిగి ఉండాలని జెండాలను పట్టుకొని వీధివీధిలో తిరుగుతూ ప్రచారం చేస్తూ మీలాద్-ఉన్-నభి ఉత్సవ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, బాల్కొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు రెడ్డి తెలియజేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




అక్షర విజేత వడ్డేపల్లి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల,జులకల్లు,జక్కిరెడ్డిపల్లి గ్రామాల బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు నరసింహులు హాజరు కావటం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ లోను 200 భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగాలని సూచించారు. ప్రపంచంలోనె అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతి పెద్ద పార్టీ,దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజేపీ అని గుర్తు చేశారు.

# ప్రజా పాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శశాంక.




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రతినిధి :- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఈ నెల 17న మంగళవారం నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను సోమవారం రోజున జిల్లా కలెక్టర్ శశాంక పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని తెలుపుతూ, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఎఓ సునీల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీలాద్-ఉన్-నభి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్**

అక్షర విజేత, మోర్తాడ్ : మమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి అనుసరనియమంగా ఆచరిస్తూ ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో మీలాద్-ఉన్-నబి ఉత్సాహ వేడుకలను నిర్వహించుకుంటారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఎదుటివారి పట్ల ప్రేమ, కరుణ భావంకలిగి ఉండాలని జెండాలను పట్టుకొని వీధివీధిలో తిరుగుతూ ప్రచారం చేస్తూ మీలాద్-ఉన్-నభి ఉత్సవ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, బాల్కొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు రెడ్డి తెలియజేశారు.

# వేలం పాటలో లడ్డూనికైవసం చేసుకున్న రాజేంద్రనగర్ జోన్ సాక్షి ఇంచార్జ్ బుడిగెల బాబురావు

అక్షర విజేత రాజేంద్రనగర్రాజేంద్రనగర్ నియోజకవర్గం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాధుని లడ్డును రాజేంద్రనగర్ జోన్ సాక్షి ఇంచార్జ్ బుడిగెల బాబురావు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాధుని మండప నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా సాయంత్రం మండప ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో కాలాని నివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 55 వేల రూపాయలకు బాబురావు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండపనిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం కలశం ను వేలం వేయగా బస్తి లోని భక్తుడు రమేష్ 15వేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నారు.



అనంతరం గణనాధుని నిమజ్జన ఊరేగింపును నిర్వహించారు భక్తి గీతాలు పాడుతూ నూత్యాలు చేస్తూ భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ పత్తి కుంటలో గణనాధుని నిమజ్జనం చేశారు.

# వినాయక నిమజ్జనం శాంతి యూతంగా జరుపుకోవాలి.

**ఇబ్రహీంపట్నం ఏసిపి కే.పి.వి.రాజు.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రతినిధి :- వినాయక మండపంలలో భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా నిమర్జనం చేయాలని యువతకు ఇబ్రహీంపట్నం ఏసిపి సూచించారు. యాచారం మండలం చింతుల్ల గ్రామంలో భవానీ యూత్ అసోసేషన్ అధ్వర్యంలో ఆదివారం రాత్రి గణేష్ శుని పూజ, అన్న దాన కార్యక్రమాంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, యాచారం సిఐ శంకర్ కుమార్, ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి ఏసీపీ రాజు మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర భక్తి శ్రేద్ధలతో పూజలు నిర్వయించాలి, భక్తి తో భజనలు చేయాలి అని వినాయక నిమజ్జనంలో డీజే బాక్సులు పెట్టొద్దు, మద్యం సేవించి గణేష్ నిమజ్జనంలో పాల్గొనవద్దని, గొడవలకు తావు ఇవ్వకుండా నిమజ్జనం శాంతి యూతంగా జరుపుకోవాలి అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కంకర్ల కిష్టయ్య, మజీ ఎంపీటీసీ కటికపల్లి రాజయ్య, మాస్కు ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమార్, ఉప అధ్యక్షులు కంకర్ల రమేష్, బావని యూత్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు...?.

**ఆలయ అభివృద్ధికి వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలి.**

**దేవాలయానికి ఎండోమెంట్ శాఖ చేసిన అభివృద్ధి ఏమిటి.?**

**కబ్జాలకు గురవుతున్న దేవాలయ భూములు రక్షించాలి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రతినిధి :-



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గత 25 సంవత్సరాల నుండి దిన దిన అభివృద్ధి జరిగింది. దేవాలయ అర్చకులు లక్ష్మణ్ పంతులు పూజారిగా ఉన్న కాలంలో గుడి అభివృద్ధికి ఎంతో తోడ్పాటు చేశారు. ఎండోమెంట్ శాఖ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తన ఆధీనంలోకి తీసుకుంది. తెలంగాణలోని యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఎలా అయితే స్వయంభుగా వెలిశారో అదే తరహాలో ఇబ్రహీంపట్నం సింహగిరి లక్ష్మీనరసింహస్వామిగా స్వయంభుగా వెలిసిన ఆలయంగా ప్రసిద్ధిగాంచింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఆహ్లాదకరమైన వాతావరణంలో గుట్టపై ఉన్న ఈ ఆలయానికి ఆలయ కమిటీ లేకపోవడం శోచనీయం. ఈ ఆలయం కన్న చిన్న ఆలయాలకు దేవాలయ కమిటీలు, చైర్మన్ లు ఉన్నారు. ఇంత అభివృద్ధి చెందిన ఈ ఆలయానికి ఇప్పటివరకు కమిటీ చేకపోవడానికి కారణాలు ఏమిటి...? దీనిని అడ్డుకుంటున్నది ఎవరు..? అనే సందేహాలు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలలో గోప్య రహస్యంగా ఉంది. ప్రతి శనివారం ఇక్కడ నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వందల మంది భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా వస్తుంటారు. లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ వేడుకలు ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు అన్నీ కూడా దాతల సహకారంతో నడుస్తున్నాయి. మరి ఇందులో ఎండోమెంట్స్ శాఖ వారు చేస్తున్న పని ఏమిటనిప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి సంవత్సరం గుడి హుండీ లెక్కింపు చేసుకొని తీసుకువెళ్లడం తప్ప ఆలయానికి ఎండోమెంట్ శాఖ చేసింది ఏమీలేదు. ఆలయ కమిటీ చైర్మన్, ఎండోమెంట్ తాత్కాలిక సిబ్బందిని కూడా స్థానికులను నియమించాలని భక్తులు తెలుపుతున్నారు. ఈ సంబంధించిన భూములు కూడా కబ్జాకు గురవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని గుర్తించి వెంటనే దేవాలయ కమిటీ ఏర్పాటు చేసి



ఆలయ భూములను కాపాడి అభివృద్ధి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఎండోమెంట్ శాఖ ఈవో ను వివరణ త్వరగా నేను ఇక్కడికి మూడు నెలల క్రితమే వచ్చానని ఇక్కడ పరిస్థితులు నాకు ఇంకా ఏది తెలియదని, ఏదైనా ఉంటే ఎండోమెంట్ శాఖ కమిషనర్ ను అడగాలని దేవాలయ కమిటీ వేయాలి అంటే స్థానిక ఎమ్మెల్యే ఎండోమెంట్ కమిషనర్ కి లెటర్ రాయాలి అని తెలిపారు. ఎండోమెంట్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ ను వివరణ కోరగా దేవాలయానికి రాబడి వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుందని నిధులు లేనప్పుడు మేము మాత్రం ఏం చేస్తామని చేతులు దులుపుకున్నట్లు తెలిపారు.

**సరైన నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి.**

**టిడిపి రాష్ట్ర నాయకులు, స్థానిక భక్తుడు జలమోని రవీందర్ ముదిరాజ్.**



గతంలో ఎండోమెంట్ శాఖ స్థానంలో సి గ్రేడ్ లో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కొబ్బరికాయలు టెండర్ లక్ష రూపాయలకు పైగా పాడడం వల్ల డి గ్రేడ్ లోకి వచ్చిందని దీనితో ఆలయానికి వచ్చే ధూప, దీప, నైవేద్యం ఖర్చులు కూడా రావడం లేదని మళ్లీ ఇదే కొబ్బరికాయ టెండర్ల నిధులను తగ్గించి చూపడం వల్ల దేవాలయ అభివృద్ధి కుంటుపడిందని, అర్చకుల జీతం కూడా ఉండి డబ్బులతోనే ఇవ్వాల్సి వస్తుంది. ఇదంతా గతంలో ఉన్న ఎండోమెంట్ శాఖ ఈవో తప్పిదం వల్లనే జరిగింది అన్నారు. గుడి వద్ద సరైన నియంత్రణ లేకపోవడం వల్ల అభివృద్ధి జరగడంలేదని వెంటనే నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేయాలని గతంలో వేయాల్సిన కమిటీలు అనివార్య కారణాలవల్ల జాప్యం జరిగింది. ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని నూతన కమిటీని ఏర్పాటుచేసి ఆలయాన్ని అభివృద్ధి దిశగా నడపాలని జెలమోని రవీందర్ ముదిరాజ్ తెలిపారు.

అక్షర విజేత

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క



అక్షర విజేత ముదిగొండ :-మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో ఈరోజు సాయంకాలం హనుమాన్ ఉత్సవ కమిటీ-బొడ్రాయి సెంటర్ ఆధ్వర్యంలో కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన మహా గణనాధుని పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అయినాల నరసింహారావు , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ రమేష్, వల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గాలి చిన్న నరసింహారావు, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు తాటికొండ విజయ, వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



అక్షరవిజేత, రాయపోల్ :రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం డబ్బులు మంజూరయ్యాయి. కొత్తపల్లికి చెందిన మంద నారాయణకు రూ. 11 వేలు, కమ్మరి నవీన్ చారికి రూ. 10 వేలు, కాళ్ల ప్రవీణ్‌కు రూ. 10వేలు, పొన్నమైన నవనీతకు రూ. 5 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చాయి. సోమవారం తాజా మాజీ ఎంపీపీ అనిత భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

అక్షర విజేత, మెర్దాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మండపాల నిర్వాహకులు మంగళవారం గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తి పాటలతో, భజనలు, కీర్తనలతో పాటలు పాడుతూ శోభాయాత్రగా వినాయకుని ఊరేగింపు చెరువుల వరకు వెళ్లి ప్రశాంతంగా జరుపుకోవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మండల నిర్వాహకులకు కోరారు. విధి నిర్వహణలో మన కోసం విధులు నిర్వహిస్తున్న అధికారులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మన హిందూ సాంప్రదాయాన్ని, ధర్మాన్ని కాపాడుతూ గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

# అల్కాపురి లో లడ్డు రికార్డు స్థాయిలో పలికింది

### వేలం పాటలో 16 లక్షల కు లడ్డు కైవసం చేసుకున్న ప్రణీత్ బిల్డర్ అధినేత సురేష్



అక్షర విజేత రాజేంద్రనగర్రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ అల్కాపురి టౌన్ షిప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ లడ్డూ రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం తనకు తాను పోటీ పడుతూ వేలంపాటలో ముందంజలో ఉండే ప్రణీత్ బిల్డర్ కాన్సెప్ట్ డెవలపర్ అధినేత సురేష్ కైవసం చేసుకున్నారు గణపతి లడ్డూ వేలం పాటలో అత్యంత ధర పలికింది.ప్రణీత్ అధినేత సురేష్ హెూరా హెూరిగా సాగిన లడ్డు వేలం పాటలో.. రూ.16 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో లడ్డును సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లప్పుడూ ఆ గణనాథుని ఆశీస్సులు మా కుటుంబం పై మణికొండ ప్రజల పట్ల ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని ప్రణీత్ బిల్డర్ సురేష్ కుమారుడు అన్నారు.ప్రతి సంవత్సరం లడ్డు వేలం పాటలు పాల్గొంటున్నాము గత సంవత్సరం కూడా లడ్డును కైవసం చేసుకున్నాం ఈసారి కూడా గణనాధుని అనుగ్రహంతో లడ్డును కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇప్పటివరకు జరిగిన వేలంపాటల్లో ఇదే అత్యధిక ధర... గతేడాది రూ.10. లక్షలు పలికింది. ఈ కార్యక్రమంలో అల్కాపురి టౌన్షిప్ వాసులు స్థానికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గణనాథుడికి ఘనమైన వీడ్కోలు...

### వినాయక యూత్ అసోసియేషన్....



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా కొడిపల్లి మండలంలోని రాజీపేట గ్రామపంచాయతీలో గల హనుమాన్ దేవాలయంలో లంబోదరుడికి ఘనమైన వీడ్కోలు చేశారు.ఈ సందర్భంగా వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి మొదలుకొని నేటి వరకు నవరాత్రులు పూర్తి చేసుకున్న గణనాథుడు ప్రతిదినం ప్రత్యేక పూజలతో అన్నదాన ప్రసాద కార్యక్రమాలతో ప్రతిరోజు రాత్రి వేళలో గణనాధుడికి భజనలు చేసి స్వామివారిని అలరింప చేశామని అంతేకాకుండా నేడు నవరాత్రులు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలోని చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ఘనమైన వీడుకోలు చేశామన్నారు వీటితోపాటు లంబోదరుడి వాహనాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కలియ తిరుగుతూ జై బోలోష్ గణేష్ మహారాజ్ జై అంటూ మార్మోగుడంతో గ్రామంలో భక్తి పరవశం తో భక్తులు తెలియదారు ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు గాండ్ల కృష్ణ,కాషమ్మ వెంకట్ గౌడ్, గుండ వీరేశం, కొల్చారం ప్రభాకర్, మన్నె లక్ష్మీ నరసయ్య, బాబు, మునీర్, నాగరాజు, భాష, వెంకట్ గౌడ్, యాద గౌడ్ ,సత్యనారాయణ వీరితో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి...



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

# ప్రజా పాలన దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహణ ఏర్పాట్లు పూర్తి...

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించడానికి మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం ముందుకు పోతున్నామన్నారు ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ %౬% రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండరెడ్డి ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంటలకు ఐడిఓసి కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి మెదక్ తాసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# దళితుల సంక్షేమానికై పోరాడిన బొజ్జతారకం మహనీయులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** ప్రముఖ హైకోర్టు న్యాయవాది బొజ్జతారకం దళితుల సంక్షేమానికై ఎందరో మేధావులను వెంటబెట్టుకొని పోరాటం చేసిన మహనీయులని మోర్తాడ్ దళిత సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. కారం చెడు, చుండూరు, నీరుగొండ లాంటి దళితులపై జరిగిన ఆమనుషాలపై పోరాడిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది బొజ్జతారకం మహనీయులని సోమవారం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ప్రముఖ హైకోర్టు న్యాయవాది బొజ్జ తారకం చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూల మాలలు వేసి, ఘన నివాళు లర్పించి, ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లూరి రాజారాం, జాంబవ చామర్, బాబురావు, మామిడి రవి, మామిడి గంగాధర్, కాశీరాం, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల మనోహర్ రెడ్డి ఆశయ సాధనకు ఉద్యమిస్తాం



**అక్షర విజేత, ఆర్మూర్ :** రైతు ఉద్యమ నాయకుడు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేసి రైతులకు ఎంతో మేలు చేసిన, మరిన్ని ఆయన ఆశయ సాధనాలు ప్రభుత్వాలు అమలుపరిచే వరకు ఐక్య కార్యకర్తల కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ఆయన ఆశ సాధనాలను నెరవేరుస్తామని ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యాచరణ కమిటీ రైతు నాయకులు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వి.ప్రభాకర్, దేగాంయాదగౌడ్, సూరిబ్రియాల లింగారెడ్డి, బి.దేవరాములు అన్నారు. నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన, మాజీ సర్పంచ్, రైతు ఉద్యమ నాయకులు ముత్యాల మనోహర్ రెడ్డి ఆదివారం పరమవధించారు. సోమవారం రోజున హైదరాబాదులోని కొంపల్లిలో గల ఆయన స్వగృహంలో జరిగే అంత్యక్రియలకు ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు హైదరాబాద్ సోమవారం తరలి వెళ్లి, ఉద్యమ నాయకులు ముత్యాల మనోహర్ రెడ్డి పార్థివ దేహంపై రైతులకు గుర్తింపైన ఆకుపచ్చ కండువాలనుకప్పి, ఘన నివాళులు అర్పించారు. కన్నీటి వీడ్కోలుతో అంతిమయాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను పరమార్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ ఆర్మూర్ డివిజన్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యమ రైతు నాయకులు మనోహర్ రెడ్డి రాజకీయాల కతీతంగా, రైతు సంక్షేమమే లక్ష్యంగా, రైతుల సమస్యలపై, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకై నిరంతరం ఆలోచిస్తూ, ఉద్యమాలు కొనసాగించారని వారన్నారు. సీడ్ వ్యాపారులు సిండికేట్ గా అవతారమెత్తి ఎర్రజొన్న పండించిన పంటలకు, ధరలను తగ్గించి వేసిన సందర్భంగా సిండికేట్ వ్యాపారుల గుర్తు రట్టు చేసే విధంగా, జరిగిన అమరణ నిర్హాదీక్షలో పట్టుదలగా కొనసాగించారు. అదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్ జిల్లాల్లో రైతులను చైతన్యం చేసి, రైతుల సమస్యలను తెలుసుకొని, జగిత్యాల, ఆర్మూర్ ప్రాంతాల్లో జరిగిన రైతు ఉద్యమాల లో ముందు వరసలో నిలబడి రైతుల వందనాలు వందనాలు మన్న నలు పొందిన ఏకైక ఉద్యమ నాయకులని వారు కొనియాడారు. మూడు దశాబ్దాలపైగా రైతు సమస్యలపై ఉద్యమం చేసిన నాయకుడని వారన్నారు. పసుపు బోర్డ్ పై దశాబ్ద కాలం పాటు ఉద్యమాలు కొనసాగించి, పసుపు బోర్డు ఏర్పాటు అయ్యేవరకు పాదరక్షలు ధరించనని, ప్రతిజ్ఞ భూని, పాదరక్షలు లేకుండానే తిరుపతి వరకు పాదయాత్ర ధైర్యంతో కొనసాగించి, ఆ తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని పసుపు బోర్డు ఏర్పాటు కావాలంటూ ప్రత్యేకపూజలు నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటూ మొక్కుకున్నారు. ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాలు ప్రయోగించినప్పటికీ, బూటకపు కేతువులకు భయపడకుండా ధైర్యంగా నిలబడ్డ రైతు నాయకుడని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందని చెప్పిన మాటలు విని చెప్పులు వేసుకుని మోసపోయానని, తమ ఐక్య కార్యచరణ నాయకులతో వాపోయారని వారు తెలిపారు. రైతు నాయకులు ముత్యాల మనోహర్ రెడ్డి రైతుల ఆశ సాధన కోసం పోరాడిన పసుపు బోర్డు ఏర్పాటుకై, పసుపు క్వింటాల్కు పదిహేను వేల గిట్టుబాటు ధర వచ్చేవరకు ఆయన ఆశయ సాధనాల మేరకు ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగించి అమలు అయ్యేలా కృషి చేస్తామని ఆర్మూర్ డివిజన్ ఐక్య కార్యాచరణ కమిటీ రైతు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నాయకులు వినయ్ రెడ్డి, డాక్టర్ మధుశేఖర్, మోర్తాడ్ మండల రైతు ఉద్యమ నాయకులు నోముల ముత్యం రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# మోర్తాడ్ లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతంలో గల పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి, గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను సైతం కొనసాగించారు. మోర్తాడ్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, పలు కుల సంఘాల ఆధ్వర్యంలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో మండపాల్లో వినాయక ప్రతిమలను ట్రాక్టర్ల పై అమర్చి, ప్రత్యేక అలంకరణ లు చేసి, ఆయాకాలాన్ని వాసులు, ఆయా యువజన సంఘాలు, ఆయా కుల సంఘాల పెద్దలు ,కుల సభ్యులు, యువకులు, గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాక్టర్ల పై శోభయాత్రగా మహిళలు, యువతులు, తెలంగాణ కోలాటాలు, ఆడుతూ, భజన పరులు భక్తి పాటలతో, కీర్తనాలతో పాటలు పాడుతూ గణేష్ వినాయక ప్రతిమలను శోభాయాత్రగా మోర్తాడు లోనిముసలమ్మ చెరువు వద్ద వరకు శోభయాత్రగా వినాయకుల ప్రతిమలను తరలించి, చెరువులో వినాయక విగ్రహం నిమజ్జనం గావించారు. స్థానిక మోర్తాడ్ మండల తాసిల్దార్ ఎన్. సత్యనారాయణ, స్థానిక మోర్తాడ్ మండల ఎస్సై, విక్రమ్ , మోర్తాడ్ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శుల సభ్యులు జక్కం అశోక్ కడపటి రాజశేఖర్, జక్కం పృథ్వి, సమిష్టిగా కృషిచేసి చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగేలా సౌకర్యాలు కల్పించి, పూర్తి చర్యలు చేపట్టి, ఆదివారం రోజు గణపతులు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణనాథులకు వీడ్కోలు

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జరోత్సవానికి వెళ్తున్న ప్రతి ఒక్క గణపతి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదిక వద్దకు ప్రతి గణపతి చేరుకొని అనంతరం హిందూ పరిషత్ వారు ఆది దేవునికి స్వాగతం పలికి నారికేళం సమర్పించి పుష్పాలతో వీడ్గోలు కార్యక్రమం నిర్వహించారు.



# పోస్ట్-వైరల్ రుమాటిజం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోస్ట్-వైరల్ రుమాటిజం (విషజ్వరాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ డాక్టర్ జి. గ్రీష్మ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా వర్షకాలంలో చికున్ గున్యా, డెంగ్యూ లాంటి వ్యాదులు విజృంభిస్తున్నాయని, జ్వరం తగ్గిన తర్వాత చాలా మందికి కీళ్ల నొప్పులు వస్తుండడం చూస్తున్నామని, దీన్నే పోస్ట్ వైరల్ రుమాటిజం అంటారు. వయసుతో సంబంధం లేకుండా అందరిలో ఈ సమస్యని రావచ్చన్నారు. దీంట్లో ముఖ్యంగా మొకాలు, చీలమండ నొప్పి, వాపులు ఉంటాయన్నారు. 15–20 శాతం మందిలో వెన్నె మొక్క కి కూడా వాపు రావచ్చని (స్పాండిలో ఆర్థరైటిస్), ఇది 3 నెలల దాక ఉండొచ్చని అన్నారు. 10శాతం మందిలో ఒక సంవత్సరం దాకా ఈ నొప్పులు ఉండోచ్చన్నారు. కొంత మందిలో ఇది రుమటాయిడ్ ఆర్థరైటిస్‌కి కూడా ధారితీస్తోందన్నారు. ఈ సమస్య కోసం డిఎంఏఆర్డీ లు, బయోలాజికల్ అనే కొత్త మందులు వచ్చాయని, సరైన సమయంలో సరైన మందులు ఒక రుమటాలజిస్ట్ పరివేక్షణలో తీసుకుంటే ఈ పోస్ట్-వైరల్ రుమాటిజం నుండి విముక్తి పొందవచ్చని నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ డాక్టర్ జి.గ్రీష్మ తెలిపారు.

# మాజీ జెడ్పిటిసి కృష్ణకుమారి మృతి పట్ల పలువురు నివాళులు



**అక్షరవిజేత కోదాడ.** మాజీ జెడ్పిటిసి మందలపు కృష్ణకుమారి మృతి బాధాకరమని పలు పార్టీల నాయకులు అన్నారు . సోమవారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంతాప సభలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి సభ్యులు చిత్తకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక,మాజీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ గౌడ్, ఎర్నేని వెంకటరత్నం బాబు, వంగవీటి రామారావు, రావెళ్ల కృష్ణారావు పారా సీతయ్య, ఆల్తాఫ్ హుస్సేన్, తుమాటి వరప్రసాద్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, మహబూబ్ జానీ ,మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 32వేల 525 దక్కించుకున్న కుంట శివారెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల గౌర్లికాపురెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును సోమవారం గణేష్ మండప నిర్వాహకులు వేలం వేయగా అదే గ్రామానికి చెందిన కుంట శివారెడ్డి 32 వేల 525 రూపాయలకు దక్కించుకున్నారని తిమ్మాపూర్ గురండి కాపు సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో లడ్డుని దక్కించుకున్న కుంట శివారెడ్డిని మోర్తాడ్ సొసైటీ చైర్మన్ అశోక్, పలువురు గురడి కాపు సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు అభినందించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## భీంగల్ యూత్ ఆన్ ఫైర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

**అక్షర విజేత, ఆర్మూర్ :** భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని గణేష్ నవరాత్రుల ఉత్సవలలో భాగంగా సుభాష్ నగర్



వాడలోని యూత్ ఆన్ ఫైర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిట్టు, దినేష్, గంగా నెల్సన్, నరేష్, వంశీ,అనిల్, అశోక్, దత్తు, నితిన్, సాయి, శైలేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానానికి 5వేల అందించిన మహమ్మద్ అక్రమ్



**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణంలో బోదిరే గల్లీలో మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతిరోజు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన మమ్మద్ అక్రమ్ కుల మతాల అతీతంగా, అన్ని మతాలు ఒకటే అంటూ మహ్మద్ అక్రమ్ తన వంతు అన్నదాన కార్యక్రమానికి 5వేల రూపాయల విరాళాన్ని అందజేశారని మున్నూరు కాపు యూత్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా 5వేల విరాళాన్ని అందజేసిన మహ్మద్ అక్రమ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మున్నూరు కాపు యూత్ సంఘం సభ్యులు విరాళం అందజేసిన మహమ్మద్ అక్రమ్ను శాలువాలతో ఘనంగా సన్మానించి, సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ బోదిరే నరసయ్య, భీంగల్ పట్టణ అధ్యక్షులు నీలం రవి, సుమన్, నరేష్, గంగాధర్, యూత్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతాన్ని ట్రాక్టర్ తో చదును చేయించిన కంట్రోలర్

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతంలో ఆర్మూర్ డిపో మేనేజర్ ఆదేశాల మేరకు మోర్తాడ్ బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, బస్టాండ్ ప్రాంతంలో గల సెలూన్, నోటరీ, సెల్ ఫోన్ రిపేర్, మ్యాచింగ్ సెంటర్ షాపుల ముందు ప్రాంతంలో సైతం ట్రాక్టర్ బ్లేడుతో పూర్తిగా చదును చేయించారు. ట్రాక్టర్ బ్లేడుతో చదును చేయించడంతో చెత్తాచెదారం, ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు మోర్తాడ్ కంట్రోలర్ గణేష్ తొలగించారు. మరోవైపు ట్రాక్టర్ తో చదును చేయాల్సి ఉండగా అక్కడ విచ్చలవిడిగా బైకులు పెట్టి, పక్కనే ఆటోలు ఉండడంవల్ల అటువైపు ట్రాక్టర్ వెళ్లకపోవడంతో కొంతమేరకు చదును చేయడానికి అడ్డుగా మారిందని మోర్తాడ్ బస్టాండ్ కంట్రోలర్ గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.



# భారతీయజనతా పార్టీ సభ్యత్వ నమోదు

**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో సోమవారం బీజేపి పార్టీ సభ్యత్వం చేయించడం జరిగింది. మహిళలు, రైతులు, యువకులు బీజేపి పార్టీ సభ్యత్వం తీసుకోడానికీ ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని నాయకులు తెలిపారు. యువకులైతే స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీ పట్ల అలాగే దేశం మీద, మోడీ మీద అమితమైన ప్రేమతో ఉన్నారని ఇది శుభపరిణామని వారు తెలిపారు. మంగళవారం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కార్యకర్తలను కోరుతున్నామన్నారు. అలాగే స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్న ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు



తెలియచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ ఏర్గట్ల మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణ రెడ్డి మండల ఉపాధ్య క్షుడు కొండా గణాశ్యం, ప్రసాద్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ ముక్కిపోయిన బియ్యంలో.. పురుగులు..తుట్టెలు!

**గోదాం నుంచి వస్తున్న బియ్యం అధికారుల నిలక్ష్యం.**

**పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం నాసిరకం**

**రేషన్ బియ్యంలో.. పురుగులు..తుట్టెలు!**

**నిర్మల్ జిల్లా బైంసా మండలంలోని ఓ రేషన్ షాపునకు వచ్చిన తుట్టెలు కట్టిన బియ్యం**

**బస్తాలో తుట్టెలు కట్టి ఉన్న బియ్యం**

**తినలేమంటున్న లబ్ధిదారులు**

**గ్రామాల్లో డీలర్లతో గొడవలు**



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బైంసా సబ్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం నాసిరకంగా ఉన్నాయి. బియ్యం అంతా పురుగులు పట్టి తుట్టెలు కట్టి ఉండటంతో ఎలా తినాలని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. చేవెళ్లలోని ఓ రేషన్ షాపులో పురుగులు, బూజు పట్టిన బియ్యం బస్తాలలో వచ్చాయి. ఇవి లబ్ధిదారులకు ఇవ్వడానికి రేషన్ డీలర్లు ప్రయత్నించారు. ఈ బియ్యాన్ని తీసుకొని మేమేం చేసుకోవాలని లబ్ధిదారులు నిలదీశారు. వండుకొని ఎలా తినాలని ప్రశ్నించారు. డీలర్లు మాట్లాడుతూ పై నుంచి అలాగే వచ్చాయని రేషన్ డీలర్లు సమాధానమిస్తున్నారు. నెల కోటాకు సంబంధించి ఈనెల ఒకటో తేది నుంచి 15 తేది వరకు రేషన్ కార్డులోని కుటుంబ సభ్యునికి 6 కిలోల చొప్పున కుటుంబంలో ఎంతమంది ఉంటే.. అన్ని కిలోల చొప్పున బియ్యం రాష్ట్ర ప్రభుత్వం తరపున రూపాయికి కిలో బియ్యం అందించారు. కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేదలకు జూన్ నెల నుంచి మళ్లీ ఉచిత బియ్యాన్ని అందిస్తుంది. ఒకరికి 5కిలోల చొప్పున ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. గోదాముల్లో నిల్వ ఉన్న స్టాక్‌ను పంపిస్తుండటంతో బియ్యం పురుగులు, తుట్టెలమయంగా మారింది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో నాసిరక బియ్యం సరఫరా అవుతున్నట్లు డీలర్లు ఆరోపిస్తున్నారు. బియ్యం పురుగులు పట్టి తుట్టెలు కట్టి ఉండటంతో తమకు వద్దని, నాణ్యమైన బియ్యం అందించాలని లబ్ధిదారులు డీలర్లతో ఆందోళనకు దిగుతున్నారు. సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా నాసిరకం బియ్యం, తూకం తక్కువగా ఉన్న బియ్యం వస్తున్నాయని పలువురు డీలర్లు వాపోతున్నారు.

తుట్టెలు కట్టిన బియ్యం ఏం చేయాలి

కేంద్ర ప్రభుత్వం ఉచితంగా లబ్ధిదారులకు బియ్యం అందివ్వడం సంతోషం. కాని నాసిరకం, తుట్టెలు కట్టిన బియ్యం పంపిణీ చేస్తుంది. ఆ బియ్యాన్ని తీసుకుని ఏం చేయాలి. ఎలా వండుకునితినాలి. నాణ్యమైన బియ్యంను పేదలకు అందించాలని లబ్ధిదారు కోరుతున్నారు.





# నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన చొప్పదండి ఎస్ ఐ అనుష

అక్షర విజేత,చొప్పదండి:

గణేశ్ నవరాత్రులు ముగించుకొని చొప్పదండి పోలీస్ వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని చొప్పదండి ఎస్ ఐ అనుష తెలిపారు. పట్టణ కేంద్రం లోని నవోదయ స్కూల్ సమీపంలో ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. గణేష్ నిమజ్జన ఊరేగింపు, నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య



ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఘనంగా మిలాద్-ఉన్-నబి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాతో పాటు నగరంలో మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని ముస్లింలు సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మసీద్ లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డు, అహ్మద్ పూర కాలనీ, బర్కత్ పుర, మాలపల్లి, కంఠేశ్వర్, ఎల్లమ్మగుట్ట, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లోని మసీద్ లో ముస్లింలు ప్రార్ధనలు చేశారు. ప్రపంచ శాంతి సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలను ఘనంగా ముస్లింలు జరుపుకున్నారు. మానవశ్రేయస్సు కోసం మహమ్మద్ ప్రవక్త ఎన్నో బోధనలుచేశారని, ఈ బోధనలు అనుసరించి కాలం సమాజం సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉంటుందని మత పెద్దలు పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త గొప్ప సంస్కర్తఅని, ప్రవక్త బోధనలు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు. మానవ సమాజ సమస్యలకు సవాల్ అన్నింటికి ఆయన పరిష్కారం చూపారని పేర్కొన్నారు.మన సమాజంలోని వివిధ రంగాల్లో ఆయన మార్గదర్శకం చూపారని మనిషి పుట్టింది మొదలుమరణించే వరకు వివిధ దశలలో వివిధ రంగాల్లో ఎలా నడుచుకోవాలో, ఏదీ జీవితం ఏది హితం కాదు తెలియజేశారు అన్నారు. మహమ్మద్ ప్రవక్త తన 23 ఏళ్ల దైవ దౌత్య కాలంలో సాధించిన అపూర్వ విజయం సౌకర్యాలను ముస్లింలు గుర్తు చేసుకున్నారు. ప్రపంచ మానవాళికి మహమ్మదు ప్రవక్త ఆదర్శప్రాయం అని అన్నారు. నేటి పరిస్థితుల దృష్ట్యా మహమ్మద్ ప్రవక్త బోధనలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు మాలపల్లి, ఆటో నగర్, అహ్మది బజార్ తదితర



ప్రాంతాల నుంచి ర్యాలీగా బయలుదేరి నెహ్రూ పార్క్ మసీద్ కు చేరుకున్నారు. మత పెద్ద మహమ్మద్ ప్రవక్త గురించి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు షకీల్ అహ్మద్, 41 డివిజన్ కార్పొరేటర్ మునవర్ ల ఆధ్వర్యంలో హైమదీ బజారులోని ఆ పార్టీ కార్యాలయం వద్ద ఊరేగింపుగా వచ్చిన శీతల పానీయాలను, షర్బత్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబి ఐక్యమత్యంతో కలిసిమెలిసి జరుపుకుంటామని మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ముస్తాబైంది. మంగళవారం నిర్వహించనున్న ఈ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, ఆహూతులకు సిటింగ్ ఏర్పాట్లు, తదితర



వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీ కిషన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, పర్యవేక్షకుడు పవన్ తదితరులు ఉన్నారు.

## ప్రతిపక్ష నేతపై అరికెపూడి గాంధీ వాక్యాలను ముఖ్యమంత్రి సమర్ధించడం సరికాదు

**తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్**

**అక్షర విజేత గజ్వేల్ :**ప్రజా పాలన ముసుగులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పాలన చేస్తున్నాడని, ప్రతిపక్ష నేతపై అరికెపూడి గాంధీ వాక్యాలను ముఖ్యమంత్రి సమర్ధించడం సరికాదని మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య అన్నారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు రాజకీయాలు ప్రజల కోసం అందుకే ఆనాడు ఎన్నికలలో పార్టీలు వేరైనా పోటీలు స్నేహపూర్వకంగా ఉండేవనీ అన్నారు. ఓడిన వారు గెలిచిన వారికి అభినందనలు తెలియజేసే సాంప్రదాయం మన తెలుగు రాష్ట్రాల్లో ఉండేదిఅని, కానీ నేటి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అవి కనుమరుగు అ అయిపోయాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై, బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యేను రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకొని కౌశిక్ రెడ్డి పై దాడి చేయించడం తెలంగాణ



రాజకీయ చరిత్రలో ఒక దుర్దినం అని అన్నారు. గత పది సంవత్సరాలుగా బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రం ప్రస్తుతం ప్రశ్నించిన వారిని నిర్బంధనలతో బాందిఖానగా మార్చిన ప్రభుత్వం నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వమని మండిపడ్డారు. అధికార పార్టీల చేరి ప్రతిపక్ష%శీ%పై దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులు కాకుండా నిబద్ధతతో ప్రజాపాలన చేయాలని అన్నారు.

## 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు గల గణేష్ విగ్రహాలను ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద నిమజ్జనం చేయాలి :

**-జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జాన్కంపేట్, నవిపేట్ వద్ద రైల్వే ఎలక్ట్రిక్ లైన్ ఉన్నందు వలన రైల్వే శాఖ లేవల్ బీమ్స్ ఏర్పాటు చేయడం జరిగినందున గణేష్ విగ్రహాలు 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు బాసరకు వెళ్లెందుకు కష్టం అయినందున, బాసరకు కొద్ది దూరంలో ఉన్నటువంటి నందిపేట్ మండలం ఉమ్మెడ బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతూ, సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 8 ఫీట్లకన్న ఎక్కువ ఎత్తు గల విగ్రహాలు కంఠేశ్వర్ బై పాస్ చౌరస్తా, మానిక్ బండార్, మాక్లూర్, ఆంద్రనగర్, నందిగుట్ట, నందిపేట్ మండలం ఉమ్మెడ గ్రామ సమీపంలోగల గోదావరి బ్రిడ్జ్ కు చేరుకొని గణేష్ నిమజ్జనం చేయాలని తెలియజేశారు.

## భక్తులకు మంచినీరు, ప్రసాదాలు పంపిణీ...




**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా గాంధీబజార్ లో నిమజ్జనానికి విచ్చేసే భక్తుల కోసం లయన్స్ క్లబ్, కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచినీరు, ప్రసాదాలను భక్తులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ బ్యాగ్ వితరణ



అక్షర విజేత, ఏర్గట్ల : ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన మోసిన్ కుమారుడు రిజ్వన్ కు గుండె సంబంధిత శాస్త్ర చికిత్స జరగగా, వారి కుటుంబ పరిస్థితి బాగా లేనందున మండల కేంద్రానికి చెందిన ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు రైస్ బ్యాగ్ అందజేసి ఆర్థికసాయం చేశారు. మోసిన్ గత కొద్దిరోజుల క్రితం కాలం చేయగా, రిజ్వాన్ తన నానమ్మ హుసేన్ బీ వద్దే ఉంటున్నాడు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేందున దాతలు ముందుకు వచ్చి 9014399925 నెంబర్ కు సంప్రదించి సాయం చేయాలని ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు. పేద కుటుంబానికి సాయం చేసిన ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా పాములపర్తి రామాలయం వినాయక నిమజ్జనం

**- లడ్డు సొంతం చేసుకున్న బేతి నరేందర్ రెడ్డి స్వాతి దంపతులు**

**అక్షర విజేత గజ్వేల్:**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలోని రామాలయం మట్టి వినాయకుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ ప్రజలు లడ్డు వేలం పాటలో పాల్గొని,బేతి నరేందర్ రెడ్డి స్వాతి దంపతులు 66116 రూపాయలకు సొంతం చేసుకున్నారు.ఆలయ వ్యవస్థాపకులు హరి పంతులు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని మట్టి వినాయకుని లడ్డు గత సంవత్సరాలలో పొందినవారు అష్టైశ్వర్యాలతో వారు కోరుకున్న కోరికలు నెరవేరాయని,స్వామి వారి



దయతో ఈ సంవత్సరం లడ్డు పొందిన దంపతులకు కూడా వారి కోరికలు నెరవేరాలని, స్వామివారి కృపా కటాక్షం కలగాలని కోరుకున్నారు. ఆటపాటలతో పెద్దలు భజనలు చేస్తూ,పిల్లలు డాన్సులు చేస్తూ,కోలాటం బృందం నాట్యం చేస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో,ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ,శ్యాంసుందర్,వెంకట్ రెడ్డి,లక్ష్మణ్, కృష్ణమూర్తి,అశోక్,కిష్టారెడ్డి, శేఖర్,రమేష్, రాములుస్వామి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

-నగరంలో భారీ ఊరేగింపు నిర్వహించిన ముస్లిం సోదరులు

-ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రేమ, సహనం, శాంతి, సామరస్యాలను బోధించిన మహమ్మద్ ప్రవక్త



జన్మదినం పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలో ముస్లిం సోదరులు ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నగర అధ్యక్షులు షకీల్ అహ్మద్, 41వ డివిజన్ కార్పొరేటర్ మునవర్ ల ఆధ్వర్యంలో హైమదీ బజారులోని ఆ పార్టీ కార్యాలయం వద్ద ఊరేగింపుగా వచ్చిన శీతల పానీయాలను, షర్బత్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్-ఉన్-నబి ఐక్యమత్యంతో కలిసిమెలిసి జరుపుకుంటామని, మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. ఊరేగింపులో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్, కో-ఆప్షన్ మెంబర్ షేహబాజ్ హైమద్, అబ్దుల్ అలీ బాగ్బాన్, సర్ఫరాజ్ ఖాన్, రియాజ్ అహ్మద్, పర్వేజ్ అహ్మద్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గుడిబండ లో ఘనంగా గణేష్ నిమజ్జనం..



అక్షరవిజేత కోదాడ. గుడివాడ గ్రామంలో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కోదాడ ఓ రుగంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు చప్పులతో కోలాటాలు నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు గణపతి బొప్పా మోరియా పాదాలడ్డు ఖాళీ అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గంగా కు చేర్చారు.

## బేగంపేటలో రికార్డు స్థాయి పలికిన లడ్డు ధర

అక్షరవిజేత,రాయపోల్ : సాధారణంగా పల్లెటూర్లలో



వినాయకుని ప్రతిమ చేతిలో ఉన్న లడ్డూ వేలం వేస్తే వందల్లో లేదా వెయ్యి 2000 ధర పలుకుతుంది. కానీ బేగంపేట గ్రామంలో ఆదివారం రాత్రి నవయుగ యూత్ ఏర్పాటుచేసిన వినాయకుని చేతిలోని లడ్డూ వేలం వేయగా రికార్డు స్తాయి ధరా పలికింది. బేగంపేటకు చెందిన దాచపల్లి రంజిత్ కుమార్ వేలం పాటలో రూ. 82వేలకు లడ్డూను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో నవయుగ యూత్ సభ్యులు బాల్‌రాజు, ప్రభాకర్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో కాన్వాసింగ్ అసోసియేషన్ కోదాడ వినాయకుని లడ్డు పాట

రూ.1,15,116 లకు పాడి కైవసం చేసుకున్న న్యూ షిరిడి లారీ సప్లై ఆఫీస్ యజమానులు పిన్నపు రెడ్డి, వీరారెడ్డి, కంబాల వీరబాబు

లడ్డు ను అందజేసి అభినందించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం

విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికి ఉండాలి ...మాజీ ఎమ్మెల్యే బొల్లం



అక్షరవిజేత కోదాడ. ప్రతీ ఏడాది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ వినాయకుని లడ్డు పాట కోదాడ ప్రాంతం లో రికార్డు స్థాయిలో ఉంటుంది. కాగా ఈ ఏడాది కూడా ఆ రికార్డు ను నిలబెట్టుకుంది.సోమవారం నిమజ్జనం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాట లో న్యూ షిరిడి లారీ సప్లై ఆఫీస్ కోదాడ యజమానులు పిన్నపు రెడ్డి వీరారెడ్డి,కంబాల వీరబాబు లు రూ. 1,15,116లకు పాడి చేజిక్కుంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే లడ్డు ను పాడిన యజమానులకు అందజేసి అభినందించి మాట్లాడారు. ప్రతీ కార్యక్రమాన్ని విఘ్నేశ్వరుని పూజ తో ప్రారంభిస్తామన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.లోక కళ్యాణం కోసం కాన్వాసింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినంద నీయం అన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో లో మాజీ ఎమ్మెల్యే ను ,లడ్డు పాట దక్కించుకున్న యజమానులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ లో ఘనంగా గణేష్ నిమజ్జనం

భక్తుల కోలాహలం నడుమ..గంగకు చేరిన గణనాథుడు

కోలాటాలు ,నృత్యాలు డప్పు చప్పుళ్ల తో కోలాహలంగా నిమజ్జనం

శోభాయాత్రకు కదం తొక్కిన భక్తులు

లడ్డు పాటలు ... అన్నదానాలతో ఆధ్యాత్మిక సందడి

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల గట్టి బందోబస్తు



అక్షరవిజేత కోదాడ. కోదాడ పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీలు డప్పు చప్పుళ్ల తో కోలాటాలు నృత్యాలతో మహిళలు, పిల్లలు, పురుషులు ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు గణపతి బొప్పా మోరియా... ఆదా లడ్డు ఖాలియా అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గంగకు చేర్చారు. నిమజ్జనం సందర్భంగా సోమవారం ఉదయం గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి మంచి గుమ్మడికాయతో దిష్టి తీసి వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక వాహనాలపై శోభాయాత్రకు కదం తొక్కారు లడ్డు పాటలు అన్నదానాలు ప్రసాదాల పంపిణీతో కోదాడ పట్నం ఆధ్యాత్మిక శోభను అలుముకుంది. పట్టణం మొత్తం గణనాథుని ఊరేగింపులతో మారు మోగింది పలు వినాయక ఉత్సవ కమిటీలు ప్రత్యేకమైన దుస్తులు ధరించి రంగులు చల్లుకుంటూ ఆకట్టుకున్నారు మహిళలు పిల్లలు పెద్దలు నృత్యాలు చేస్తున్న తీరు చూపరు లను ఆకట్టుకుంది. నిమజ్జనంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి పట్టణ సీఐ రాము ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు కోదాడ వద్ద నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మారంగా చేశారు పలుచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై నిమజ్జనం ఊరేగింపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఉత్సవ కమిటీలు స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు బ్యాగ్స్, మహిళలకు చీరల పంపిణీ.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-రంగారెడ్డి జిల్లా తుర్క యాంజల్ మున్సిపాలిటీ చౌరస్తాలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో గుడ్ విల్ విజిట్ లో భాగంగా వాసవి క్లబ్ యూనివర్సల్ ఈ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ముందుగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్



వినాయకుడి గుడిలో పూజాకారక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం యూనివర్సల్ ఈ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 200 మంది పైగా బీపీ, షుగర్ టెస్టులు, ఇతర సమయాలకు డాక్టర్ వద్ద ట్రీట్మెంట్ తీసుకున్నారు. కంటిచూపు టెస్టింగ్ కి గాను 150 మంది చెక్ చేపించుకున్నారు. తదుపరి జడ్పీ హై స్కూల్ లో వాటర్ ట్యాంక్ డొనేట్ చేసి పిల్లలకు స్కూల్ బాగ్స్ అందించడం, స్కూల్ లో పనిచేసే వారికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవి చంద్రన్, గవర్నర్ నరసింహ గుప్త, ఆర్ సి చంద్రమోహన్, జడ్ సి హరిప్రసాద్, ప్రెసిడెంట్ హనుమంతరావు, సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి దారా పవన్ ఆర్య వైశ్య సంఘం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






అక్షర విజేత

# సెప్టెంబర్ 17 విమోచనమా?విలీనమా?

**అక్షరవిజేత:నర్సింహులపేట**నిజాం కాలం నాటి సంస్థానం ఉన్నది ఉన్నట్లుగా హైదరాబాద్ రాష్టంగా అవతరించింది, హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 16జిల్లాలుగా ఉండేవి , అవి 1,అత్రాఫ్ బల్దా (హైదరాబాద్, రంగారెడ్డి )2.వరంగల్ (ఖమ్మం దీనిలో అంతర్భాగం )3.కరీంనగర్ 4.మహబూబ్ నగర్ 5.మెదక్ 6.నిజామాబాదు7.ఆదిలాబాద్ 8.నల్గొండ

తెలంగాణ లోని 8జిల్లాలకు కలిపి 95మంది శాసనసభ్యులు ఉండేవారు.మహారాష్ట్ర లోని, మరత్వాడ 5జిల్లాలు 1.నాందేడ్ 2.ఉస్మానాబాద్ 3.పర్భనీ 4.బేరార్ 5.ఔరంగాబాద్, ఈ ఐదుజిల్లాలకు 44మంది శాసన సభ్యులు కన్నడ -3జిల్లాలు 1.రాయచూర్ 2.బీదర్ 3.గుల్బర్గా ఈ ప్రాంతంలో 36మంది శాసనసభ్యులు మొత్తం 175 మంది సభ్యులుగా ఉండేవారు

సామాజిక పరిస్థితులు

నిజాం రాజ్యంలో హిందూ, ఇస్లాం మతాలు ప్రధానంగా ఉండేవి ఇవికాక క్రిస్టియన్, జైన, సిక్కు, బౌద్ధ, జోరాస్ట్రీయన్ మతాలు ఉండేవి. లినిజం కాలం నాటి రాజకీయ మరియు ఆర్థిక పరిస్థితులు లి

నిజాం రాజు పాలనాపరమైన, శాసన పరమైన న్యాయపరమైన అధిపతిగా వ్యవహరించేవారు లి రాజు తన అపరిమిత అధికారాలను ఫర్మానుల ద్వారా, జరీదాల, (గెజిట్ నోటిఫికేషన్) ద్వారా చె లాయించేవాడు లి నిజాం ఒక నియంత అతని పరిపాలన ఒక రాచరిక వ్యవస్థలి

లి నిజాం రాజ్యంలో పరిపాలన అత్యున్నత స్థాయిలో పేష్కార్లు, దివాన్లు ఇంకా కొంతమంది మంత్రుల చేతిలో ఉంటే స్థానికంగా జాగీర్దార్లు, జమీందారులు, దేశ్ ముఖ్ లు, తాలుక్ దారులు, పట్వారిలు, పట్టేళ్ళు.

లి ఆధునిక భావనలైన టువంటి, స్వేచ్ఛ సమానత్వం మీడియా స్వతంత్రత సహజ న్యాయం వంటివి ఆ రోజుల్లో ఉండేవి కావు

లి

లిఆర్థిక పరిస్థితులు లి

నిజాం కాలంలో ప్రధానంగా ఉండే భూస్వామ్య విధానాలు1. దివాని (ఖాల్సా ) భూములు2. జాగీ ర్దార్ భూములు 3. సర్ఫేఖాస్ భూములు 4.కౌలు భూములు

1.దివాని( ఖల్సా )భూములు

లి ఈ భూముల పై పనులు ప్రభుత్వ యంత్రాంగమే శిస్తు వసూలు చేస్తూ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన కింద ఉండే భూములను దివానీ భూములు అంటారు

లి సర్బస్తా - వేలంపాట ద్వారా శిస్తు వసూలు చేసు హక్కు సర్బస్తా అంటారు

లి పాన్ మత్తా - స్థిర కౌలు చెల్లించేవాడు

లి ఇజరా - నిర్మానుష్యమైన గ్రామాలలో పునరావాసం ఉంటూ తక్కువ కౌలు చెల్లించేవారు

లి పైవారిని దేశ్ ముఖ్, సర్ దేశ్ ముఖ్, దేశాయి, సర్దేశాయి, దేశ్ పాండే, పండిట్ లుగా పిలిచేవారు

లి దివాని పద్ధతి ప్రవేశపెట్టే సమయంలో పైవారు మోసపూరితంగా వేల ఎకరాల భూములను తమ పేరు మీద రాసుకొని భూస్వాములుగా మారారు.ఉదా:- నల్లగొండ జిల్లాకు చెందిన జన్నారెడ్డి ప్రతాపరెడ్డి -1,50,000ఎకరాలు, విసునూరు రామచంద్రారెడ్డి -50,000

లి

లి జాగిర్దారులభూములు

లి నిజాం నవాబు సేవ చేసిన వారికి, ప్రభుత్వానికి సేవ చేసిన వారికి వ్యక్తి గౌరవం నిలబెట్టడానికి ఇచ్చిన భూములను జాగిర్లు అంటారు.

లి 3. సర్ఫేఖాస్ భూములు,నిజం స్వంత ఖర్చుల కొరకు నిర్దేశించిన భూమిని సర్ఫేఖాస్ అంటారు

లి ఇది ఆనాటి ఆర్థిక పరిస్థితులు

లి

లి రజాకార్ల వ్యవస్థ

ఇది 1927 నవంబర్ 9న మత సాంస్కృతిక సంస్థగా ఏర్పడింది, దీని స్థాపనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు సయ్యద్ 1.మొహీనుద్దీన్ ఖాద్రి ( ఇతను ఉర్దూ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ )

2. హబీబుల్ రహమాన్ ( ఇతను పరిష్యన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ)

ఈ సంస్థ మొదట్లో ముస్లిం మతస్తులలో చైతన్యం తేవడానికి మరియు వారి సంఖ్యను పెంచడానికి కార్యక్రమాలు నిర్వహించేది. లి1940 లలో సయ్యద్ మహ్మద్ హాసన్ సూచనలతో బహదూర్ యార్ జంగ్ రజాకర్లు అనే స్వచ్ఛంద సేవాదళాన్ని స్థాపించాడు



పటేల్‌కు స్వాగతం పలుకుతున్న నిజాం

లి1946లో ఖాసిం రజ్వి ఎం. ఐ.ఎం.కు అధ్యక్షుడు అయ్యాడు అధ్యక్షుడిగా ఉన్న కాలంలో రజాకార్ల వ్యవస్థ మిలిటెంట్ ఉద్యమంగా మారింది

లిఖాసీంరజ్వి నేతృత్వంలో రజాకార్ల దుర్మార్గాలు లి

రజాకార్ల దుర్మార్గాలు రోజురోజుకు రెట్టింపు అయ్యాయి. వీరు చౌటపల్లి గ్రామంలోని నిరాయుదులైన ప్రజలపై దాడి చేసి సజీవ దానం చేశారు. గాండ్లపూర్ బతకమ్మ ఆడి వస్తున్న మహిళలను వివస్త్రలను చేసి నగ్నంగా బతుకమ్మ ఆడిస్తూ వారి పిరుదులపై లాఠీలతో కొట్టి ఆనందించారు, బైరాన్ పల్లి లో 88 మందిని నిలబెట్టి కాల్చి చంపి పైశాచిక ఆనందాన్ని పొందారు, దురంతంపై కాళోజి నారాయణరావు ఒక గేయాన్ని కూడా రచించాడు లి కాలంబు రాగానే కాటేసి తీరాలి అని గేయాన్ని లి

నేరడ గ్రామంలో దాదాపు 70 మంది స్త్రీలకు పైజామాలు తొలగించి, పైజామాలోకి తొండలను వదిలి పైశాచిక ఆనందాన్ని పొందారు మచ్చుకు కొన్ని మాత్రమే

భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చాక హైదరాబాద్ రాజ్యంలో రజాకర్ల ఆకృత్యాలు పెచ్చు మీరడంతో ప్రజాకార్ల వ్యవస్థను రద్దు చేయాలని నిజాముకు సూచించింది

భారత ప్రభుత్వ సూచనలను నిజాం రాజు, ప్రధానమంత్రి అయిన లాయక్ అలీ తిరస్కరించి హైదరాబాద్ భారత ప్రభుత్వ సూచనలను నిజాం రాజు, ప్రధానమంత్రి అయిన లాయక్ అలీ తిరస్కరించి హైదరాబాద్ రాజ్యం స్వతంత్ర రాజ్యం మా అంతర్గత విషయాలలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదని హెచ్చరించాడు. దీంతో లాయక్ అలీ ప్రకటన కూడా భారత యూనియన్ హైదరాబాద్ రాజ్యంపై పోలీస్ చర్య తీసుకోడానికి నిత్య కారణమైంది.

లి లిహైదరాబాదు రాజుకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకున్న ఆర్థికపరమైన చర్యలు ఆంక్షలు లి

లి భారతీయ వాయు రవాణా సంస్థలు ఏవి కూడా తమ విమానాలను హైదరాబాద్ సరిహద్దులు కూడా దాటకూడదని ఆంక్షలువిధించింది

లి అతిక్రమిస్తే వారి అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించింది ఈ విధంగా అనేక రకాలైన షరతులను విధించడం వలన, నిజాం రాజు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి భారత ప్రభుత్వం తన స్వతంత్ర రాజ్యంలో పెత్తనంచేయాలని చూస్తుంది అని తెలిపాడు

లి భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్ లో నిజాం విలీనం చేస్తే నిజాం రాజ్యాంగ పదవిలో పాలకులుగా ఉండవచ్చు అని పేర్కొన్నారు అయితే దానిని తిరస్కరిస్తూ రజాకార్లు మాత్రం హైదరాబాద్ ఇస్లామిక్ రాజ్యాంగ పరిగణించారు తప్ప విలీనం కి ఒప్పుకోలేదు భారత ప్రభుత్వమునకు నిజాం రాజుకు మధ్య జరిగిన చర్చలు1948జూన్ చివరి వరకు సాగి విఫలమయ్యాయి 1948జులై చివరి వారంలో హైదరాబాద్ రాజ్యంపై భారత ప్రభుత్వం దాడి చేయడానికి సిద్ధమైంది. ఇదే అదునుగా ఐక్యరాజ్యసమితిలో హైదరాబాద్ అంశం చర్చకు రానుందని భావించి సెప్టెంబర్ 13న లిఆపరేషన్ పోలో సర్దార్ పటేల్ నేతృత్వంలోహైదరాబాదు రాజ్యంపై పోలీస్ చర్యను ప్రారంభించింది దీంతో కొద్దికాలంలోనే భారత సైన్యం హైదరాబాద్ రాజ్యంలో చోచ్చు కొని రాగలిగింది . సెప్టెంబర్ 17న లాయక్ అలీ మంత్రివర్గం రాజీనామా చేసి ప్రభుత్వ పగ్గాలను నిజాం కు అప్పగించింది అదే రోజు సాయంత్రం నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తన అధికార రేడియో దక్కన్ లో భారత ప్రభుత్వానికి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. స్వయంగా నిజాం రాజు పటేల్ కు ఎదురుగా వెళ్లి సాదరంగా ఆహ్వానించి లొంగిపోతున్నట్లు ప్రకటించాడు. అదే రోజు భారత్ హైదరాబాదు రాజ్యం భారత యూనియన్ లో ఒక భాగమని పటేల్ ప్రకటించాడు, సెప్టెంబర్ 17 తారీఖున మరాట్వాడ సంగ్రామ్ ముక్తి దివాస్ పేరుతో, కర్ణాటకలో హైదరాబాద్- కర్ణాటక విభజన పేరుతో ఆయా ప్రభుత్వాలు అధికారికంగా జాతీయ జెండా ఎగురవేస్తారు... లి నిజానికి తెలంగాణ రాష్ట్రానికి నిజాం రాజు నుండి విమోచన దినంగానే పరిగణించాలినిజా

## యువత నుంచి పెద్దలవరకు మార్పు మొదలైంది

**అక్షర విజేత నారాయణపేట**

ప్రతిసారి డీజే లతో శోభాయాత్ర నిర్వహించే రజక సంఘం వారు కూడా ఈసారి భజనలు, చెక్క భజనలు చేస్తూ గణనాథుడి శోభాయాత్ర నిర్వహించారు ఇలా నూతన ఒరవడిని సృష్టిస్తున్న ధన్వాడ గ్రామస్తులు



## ఉరి వేసుకుని యువకుడు మృతి



**అక్షర విజేత వడ్డేపల్లి**జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని జులేకల్ స్టేజీలో సెనగపల్లి ఆటో రఘు కుమారుడు జగన్ (22) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోస్ట్ మార్టం నిమిత్తం అలంపూర్ ఆసుపత్రికి తరలించారు.

## మాకుల చెరువులో గణనాథుని నిమజ్జనం పరిశీలనా...



**అక్షర విజేత మరిపెడ:-**మరిపెడ మండలం లోని మాకుల చెరువు వద్ద గణేష్ నిమజ్జనం పోలీసు బందొబస్త్ సరళిని పరిశీంచిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ , అధికారులను అప్రమత్తంగా ఉండాలి అధికారులు సూచించారు రహదారి వెంట వచ్చేవేకిలను పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బంధ బస్తు నిర్వహించారు. ఎటువంటి పవాంఛనీయ ఘటనాల జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, సంతోష్ కుమార్, శిరోల్ ఎస్ఐ నాగేష్ ,మున్సిపాలిటీ చైర్మన్ సింధూర రవికుమార్, మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లంబోదరుణి శోభాయాత్ర

### శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణపతి నవరాత్రులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ యూత్ అసోసియేషన్ ల వినాయకుడి విగ్రహానికి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. గణనాథుని ఆశీస్సులతో అందరికీ విఘ్నాలు తొలగి సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం శోభాయాత్ర నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని డప్పు చప్పుళ్ళతో,డ్యాన్స్ లు,కోలాటం,వివిధ వేషాలతో గణనాధున్ని ఘనంగా సాగనంపారు. అదేవిధంగా తొర్రూరు చెరువు వద్ద గణపతి నిమర్జనం కి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

